




Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సంపుటి : 14 సంచిక : 87 గురువారం, డిసెంబర్ 05, 2024 , పేజీలు - 12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్ని నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

**పెద్దపల్లి, డిసెంబర్ 4:** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయో త్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై

వివరాలు 2లో

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్



**ముంబై, డిసెంబర్ 4:** గత 11 రోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర నూతన సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మహాయుతి కూటమి నేతలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలవనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ గవర్నర్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంపై గవర్నర్‌కు వివరించనున్నారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ

వివరాలు 2లో




# వణికిన గద్దెలు

- 7.27 గంటలకు స్వల్పంగా కంపించిన భూమి

**ములుగు, డిసెంబర్ 4:** సమ్మక్క-సారక్క గద్దెలు వణికిపోయాయి. బుధవారం ఉదయం మేడారంలో ఆ తల్లులు గద్దెలపై ఉన్న ఇనుప గ్రిల్స్ కూడా ఉగిపోయాయి. ములుగు జిల్లాలో ఇవాళ ఉదయం 7.27 నిమిషాలకు భూమి కంపించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూమి కంపించింది. సారక్క గద్దె వద్ద ఉన్న కెమెరాకు .. భూ ప్రకంపనలు చిక్కాయి. భూమి ప్రకంపించిన సమయంలో గద్దె వద్ద ముగ్గురు ఉన్నారు. ఓ వ్యక్తి గద్దె వద్ద కూర్చుని పూజ చేస్తుండగా, మరో వ్యక్తి అతని సమీపంలో నిలబడ్డారు. ఓ మహిళ కూడా ఆ గద్దె వద్దే ఉన్నది. భూమి కంపిస్తున్న సమయంలో.. ఆ ముగ్గురూ కొంత ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో వాళ్లకు అర్థం కాలేదు. కొద్ది సేపు అటూ ఇటూ చూశారు. తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో.. గద్దెల చుట్టు ఉన్న గ్రిల్స్ ఊగినట్లు సీసీకెమెరాల ద్వారా స్పష్టమైంది. కెమెరాలు వణికిపోవడంతో.. అక్కడ భూమి కంపించినట్లు అర్థమైంది.

# మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

- ప్రజా సమస్యల పరిష్కారంలో సింహాల్లా పోరాటం : కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 4 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ

వివరాలు 2లో

# పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు..

- భూ కేటాయింపులపై న్యాయస్థానంలో విచారణ



**హైదరాబాద్, డిసెంబర్ 4 :** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పార్టీ కార్యాలయాలకు చౌకగా భూములు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. హైదరాబాద్‌తోపాటు మిగతా జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూములు అమ్మకాలు దక్కించుకున్నారని పిటిషనర్ ప్రస్తావించారు. 500 కోట్లు విలువైన భూమిని కేవలం 5 కోట్లుకు కేటాయించారని వాదించారు. గజం 100 రూపాయలకే కేటాయింపు జరిగినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు, జర్నలిస్టులకు భూ కేటాయింపులపై గత నెల 25న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పుని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండేళ్లగా ఈ అంశంపై ప్రతివాది మాజీ సీఎం కేసీఆర్ కౌంటర్ దాఖలు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది హైకోర్టు.

# ఎపి, తెలంగాణలో భూకంపం

**హైదరాబాద్, డిసెంబర్ 4 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భూమి కంపించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ములుగులో రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.3గా ఉందని భూపరిశోధన అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్ర మేడారంలో ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, జగ్గయ్యపేటతో సహా పలు ప్రాంతాలలో భూమి కంపించడంతో జనాలు భయంతో వణికిపోయి బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ ప్రాంతాల్లో భూమి మూడు సెకన్ల పాటు కంపిం చింది. రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, హయత్‌నగర్‌లో పాటు పలు ప్రాంతాలో భూమి ప్రకంపనలు చోటుచేసుకున్నాయని ప్రజలు తెలిపారు. భూమి కంపించడంతో అపార్ట్‌మెంట్ల నుంచి జనం బయటకు పరుగులు తీశారు.





# పురుగుల అన్నం విజయమా?... విద్యార్థుల చావులు ఉత్సవమా? : బండి

**హైదరాబాద్, డిసెంబర్ 4 :** కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం ఒక విజయమని, విద్యార్థుల చావులు కాంగ్రెసోళ్లకు ఉత్సవమా? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యోగాలివ్వకపోవడం విజయమా?... వారికి సంకెళ్లేయడం ఉత్సవమా? అని ప్రశ్నించారు. రైతులను మోసం చేయడం విజయమా?... వారికి ఉరితాళ్లేయడం ఉత్సవమా? అని బండి నిలదీశారు. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయమా?... వారి కన్నీళ్లతో ఉత్సవం చేయడం గెలుపా? అని అడిగారు. ఇళ్లు ఇస్తామని మోసం చేయడం విజయమా?... ఉన్న ఇళ్లు కూల్చడం ఉత్సవమా? అని చురకలంటించారు. రుణమాఫీ చేస్తామని మాట తప్పడం విజయమా?... అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవమా? అని మండిపడ్డారు. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా?... ప్రజల చావులు, గోసలే ఉత్సవమా? అని ధ్వజమెత్తారు. విజయోత్సవాలుకాదు వికృతఉత్సవాలు అని బండి ఘాటు విమర్శలు గుప్పించారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్..



**హైదరాబాద్, డిసెంబర్ 4 :** తెలంగాణలో గూగుల్ భారీగా పెట్టుబడుల పెట్టేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే బుధవారం రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం కుదిరింది. సైబర్ సెక్యూరిటీకి హైదరాబాద్‌ను ప్రపంచ రాజధానిగా స్థాపించడానికి గూగుల్ సన్నద్ధమైంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనుంది గూగుల్.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గూగుల్ ప్రతినిధులు.. ఈ సెంటర్ ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఆగస్టు 2024లో గూగుల్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు.

## రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

హైదరాబాద్, డిసెంబర్ 4 : రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## క్వాష్ పిటిషన్‌కు దాఖలు చేసిన హరీశ్‌రావు

/హైదరాబాద్, డిసెంబర్ 4 :మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారం గా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నా రు. ఎఫ్‌ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్‌రావుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే.

## నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 4 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల దాడి ఘటనలో ఏ1గా ఉన్న పట్నం నరేందర్ రెడ్డి.. కొడంగల్ కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ వేశారు. లగచర్ల ఘటనలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరారు. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై కింది కోర్టు విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

### చెక్‌పోస్టులలో ఏసీబీ అధికారుల తనిఖీలు

హైదరాబాద్, డిసెంబర్ 4 : రాష్ట్రంలోని పలు చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు చెక్‌పోస్టుల్లో 7 ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. లెక్కలు చూపని నగదును ఏసీబీ బృందాలు సీజ్ చేశాయి. విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,500, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, అలంపూర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

### కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

హైదరాబాద్, డిసెంబర్ 4 : బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు. అయితే తన ఫిర్యా దును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే తనకు అత్యవసర పని ఉందని, తిరిగి వచ్చాక ఫిర్యాదును స్వీకరిస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారని, తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. సీఐ పని మీద వెళ్తుండగా ఆయన కారును బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని నినాదాలు చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సీఐ వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. దీంతో పోలీసులు ఫిర్యాదు చేశారు.

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

(మొదటి పేజీ తరువాయి)

కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశాయి. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.

## కొణిజేటి రోశయ్యకు పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి

- విగ్రహ ఏర్పాటుకు ర్యలు తీసుకుంటామని హామీ
- నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్ష

హైదరాబాద్, డిసెంబర్ 4 : హైదరాబాద్ లో మాజీ సీఎం రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. పలు సందర్భాల్లో రోశయ్య తనను ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్యకు సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్య ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ లో ఏదైనా మంచి ప్రదేశాన్ని గుర్తిస్తే అక్కడ రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్షించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడిందన్నారు. "చుక్క రామయ్య,ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీ గా మాట్లాడేందుకు నేను భయపడ్డాను. నీటి పారుదల శాఖ పైన మండలిలో నేను మాట్లాడినప్పుడు నన్ను తన ఛాంబర్ కు పిలిపించుకొని ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య నన్ను ఆనాడు ప్రోత్సహించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించాలి. పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య నాకు సూచించారు" అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయన్నారు. "రోశయ్య కుటుంబం రాజకీయాల్లో లేదు. సీఎంగా, గవర్నర్ గా,వివిధ హోదా ల్లో 50 యేళ్ల పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారు. తమిళనాడు గవర్నర్ గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటారు..కాని రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు. అనాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజం లా వ్యవహరించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు. ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నల



నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి స్థానం కోసం ఏ నాడు రోశయ్య తాపత్రయపడలేదు. రోశయ్య నిబద్ధత కారణంగానే అన్ని హోదాలు ఆయన ఇంటికి వచ్చాయి. సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కోవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారు. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తాం. నేను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని స్పష్టం చేశారు.

## బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించిన సిఎం రేవంత్

/హైదరాబాద్, డిసెంబర్ 4 :రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సిఎం ఆవిష్కరించారు. అలాగే అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. బొటానికల్ గార్డెన్‌లో ఎకో టూరిజం కొత్తగూడెం, పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, కోదండరెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బొటానికల్ గార్డెన్‌ను సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను సీఎం పలుకరించి కరచాలనం చేశారు. దేశంలో తొలిసారిగా సందర్శకులు, విద్యార్థులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన పర్యావరణహిత వృక్ష పరిచయ క్షేత్రంలో 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. ఈ వృక్ష పరిచయ క్షేత్రంలో సీతాకోక చిలుక వనం, బతుకమ్మ వనం, నౌక వనం, రంగు రంగుల ఆకుల వనం, సూచిక వనం థీమ్ పార్కులు ఆకట్టుకున్నాయి.

**ప్రత్యేక ఎకో టూరిజం పాలసీ తీసుకొస్తున్నాం: మంత్రి సురేఖ**

రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్రానికి ప్రత్యేక ఎకో టూరిజం పాలసీని తెస్తున్నట్లు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 12 ప్రముఖ ప్రాంతాలను ఎకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కు, హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కుల్లో ఎకో-టూరిజం ప్రాజెక్టులను పిపిటి విధానంలో చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి కలిసి పార్కులో మంత్రి సురేఖ మొక్కను నాటారు. ఈ కార్యక్రమాల అనంతరం మంత్రి బొటానికల్ గార్డెన్ సిబ్బంది కోరిక మేరకు వారితో ఫోటోలు దిగారు. స్వయంగా టిజిఎఫ్‌డిసి నూతన వాహనం నడిపిన మంత్రి సురేఖ తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ (టిజిఎఫ్ డిసి) నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. స్వయంగా మంత్రి గారే వాహనం నడిపి అటవీశాఖ సిబ్బందిలో జోష్ ను నింపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ అటవీశాఖ సాధించిన వార్షిక పురోగతి నివేదికను అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఇవాళ బొటానికల్ గార్డెన్ లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

**వనమహోత్సవంలో 20.02 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 20.02 కోట్ల మొక్కలను నాటే లక్ష్యాన్ని పెట్టుకోగా, ఇప్పటివరకు 16.84 కోట్ల (84%) మొక్కలు నాటడం జరిగిందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ హరితనిధి కింద మంజూరైన రూ. 40.67 కోట్లతో 12 ప్రాజెక్టులు చేపట్టామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం 'నగర్ వన యోజన పథకం' ద్వారా తెలంగాణ రాష్ట్రానికి 14 నగర వనాలను కేటాయించి, వీటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన రూ. 18.90 కోట్ల నిధులతో నగరాల్లో పచ్చదనం పెంపొందించే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ వంద శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్ ద్వారా 1,738 హెక్టార్ల అటవీ భూమి రిజిస్టర్ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్ కోర్ ఏరియా నుండి నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయించడంతో పాటు,




అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా నుండి నాలుగు గ్రామాల తరలింపు పనులను వేగవంతం చేసినట్లు ప్రకటించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్ తో కలిపే 1442.26 చదరపు కి.మీల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అటవీశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2024 లో 113 తునికాకు సేకరణ యూనిట్ల పరిధిలో 82,627 మంది తునికాకు సేకరణ కార్మికులు నమోదు చేసుకోగా, వీరికి ప్రభుత్వం రూ. 29.40 కోట్లను ఆన్‌లైన్ లోనే చెల్లించిందని అన్నారు. రాష్ట్రంలోని తునికాకు సేకరణ కార్మికులకు నికర తునికాకు సేకరణ ఆదాయంగా రూ. 158.49 కోట్లు పంపిణీ చేశామని మంత్రి పేర్కొన్నారు. నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ (ఎన్‌టిపిఎస్) ద్వారా అటవీ అనుమతులను ఆన్‌లైన్‌లో ఇస్తూ దాదాపు 22,954 అనుమతులు ఆన్‌లైన్‌లో జారీ చేసి పారదర్శకతకు పెద్దపీట వేసిందని మంత్రి సురేఖ తెలిపారు.

**ఆక్రమణకు గురైన 17,643.30 ఎకరాల అటవీ భూమి స్వాధీనం...**

ఆక్రమణకు గురైన 17,643.30 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకుని అటవీ భూముల పట్ల అటవీశాఖకు ఉన్న నిబద్ధతను నిరూపించుకున్నదని స్పష్టం చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ పరిధిలోని సర్కిల్ హెడ్లు, జిల్లా అటవీ అధికారులు జిల్లాల వారీగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో సాధించిన లక్ష్యాలు, విజయాలను ప్రదర్శిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్లో అధికారుల సహకారం, సమన్వయంతో అటవీశాఖ ఉన్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం

# గత ప్రభుత్వ నిర్వాకంతో

# అంగారిక అభివృద్ధికి నోచుకోలేదు

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని అంగారిక టౌన్షిప్ లో సుడా నిధులతో చేపట్టిన అంతర్గత రహదారుల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... అంగారికలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ప్లాటుదారులు ఇల్లు కట్టుకోలేక ఇబ్బందులు పడుతూ అంగారిక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. టౌన్షిప్ లో మొదటగా గ్రావిలింగ్ పనులు చేసి మరిన్ని నిధులులతో అభివృద్ధిలో అంగారికను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహెల్ బాజ్ పాయ్,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,నాయకులు గోపు మల్లారెడ్డి, అలువాల కుమార్, మాచర్ల అంజయ్య, గవ్వ రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, బుదారపుశ్రీనివాస్,రావు సంపత్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పోలు రాము, రమేష్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థ విజ్ఞాన యాత్ర పేరు మీద చేసే

# కోట్ల రూపాయల దోపిడిని అరికట్టాలి...

### - చిన్నపిల్లల సెంటిమెంట్ ను వాడుకుని సొమ్ము చేసుకుంటున్న ఆల్ఫోర్స్.

### - గుంజపడుగు హరిప్రసాద్ బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్4(ది క్రైమ్ న్యూస్):** ఆల్ ఫోర్స్ విద్యాసంస్థ చేసే దోపిడిని అరికట్టాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్య సంస్థ విజ్ఞాన యాత్రల పేరు మీద ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల ఒక వంద రూపాయలు వసూలు చేస్తుందని ఒక్క బస్సులో 60 మందికి పైగా విద్యార్థులను ఎక్కించి వారి దగ్గర నుండి 2100 అంటే ఒక బస్సుకు దాదాపు ఒక లక్ష ముప్పై వేల రూపాయలు వసూలు చేస్తుందని ఇలా ప్రతి సంవత్సరం వందలాది బస్సులను హైదరాబాద్ కు తీసుకెళ్లి తూతూ మంత్రంగా విజ్ఞాన యాత్రలు జరిపి ప్రతి ట్రిప్పులో 50 లక్షల రూపాయలకు పైగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రతి సంవత్సరం ఈ విధంగానే విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర విజ్ఞాన యాత్ర పేరు మీద పేదల రక్తం తాగుతుందని వారు అన్నారు కోట్లాది రూపాయలు ఈ 15 రోజుల లోపలనే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం పిల్లల దగ్గర నుండి వసూలు చేసి ఆ డబ్బులను ఎమ్మెల్సీ ఎన్నికలకు ఖర్చు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని అన్నారు. పిల్లలను మానసికంగా హింసిస్తే వారు విజ్ఞాన యాత్ర ఫీజు కడదామని పోతే టర్మ్ ఫీజు కూడ ఇప్పుడే కట్టాలి టర్మ్ ఫీజు ముందస్తుగా కడితేనే మీ పిల్లలను విజ్ఞాన యాత్రకు తీసుకుపోతాం అని చెప్పి పిల్లల తల్లిదండ్రుల దగ్గర దోపిడి చేస్తుంది. టర్మ్ ఫీజుకు విజ్ఞాన యాత్ర ఫీజుకు ఎగ్జామ్ ఫీజు కు అసలు ఎక్కడ సంబంధమే లేదు అయినప్పటికీ ఈ రెండు ఫీజులు కట్టిన తర్వాతనే మీ పిల్లలను విజ్ఞాన యాత్రకు తీసుకెళ్తామని అల్ఫోర్స్ విద్య సంస్థ తల్లిదండ్రులను బెదిరిస్తున్నారు.మేము నిన్న చిన్నపిల్లల డాన్స్ అంశం మీద జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసిన తర్వాత ఆల్ఫోర్స్ విద్యాసంస్థల బాధితులు వందలాది మంది ఫోన్ చేసి వారికి జరిగే దోపిడి వివరాలు చెబుతున్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల దోపిడి మీద అల్ఫోర్స్ ఫైల్స్ సినిమా తియ్యవచ్చును.విజ్ఞాన యాత్ర పేరుతో పిల్లలను ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులలో హైదరాబాద్ దాక తీసుకెళ్తున్నారు. ఫిట్నెస్ లేని బస్సులలో పిల్లలను హైదరాబాదుకు తీసుకు వెళ్లడం అంటే వాళ్ల ప్రాణాలతో చెలగాడం ఆడటమే అవుతుంది పిల్లల ప్రాణాలతో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థ చెలగాటమాడుతుంది జిల్లా రవాణా శాఖ అధికారి ఈ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలకు ఉన్న బస్సుల పైన కూడ దృష్టి పెట్టి హైదరాబాద్ కు పర్మిట్ లేకుండా ప్రతి వారం 50 బస్సులకు పైగా పోతున్నాయి. జిల్లా అధికారి గారు రవాణా శాఖ అధికారి మీరు ఆల్ఫోర్స్ బస్సుల ఫిట్నెస్ వాటి కండిషన్ తణికి చెయ్యాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.ఆల్ఫోర్స్ ఫైల్స్ ని కూడా సిద్ధం చేసి విద్యాసంస్థలను అడ్డం పెట్టుకొని వీరి యాజమాన్యం అక్రమంగా సంపాదించి ఈరోజు రాజకీయాలకు వచ్చి నంగనాచి కబుర్లు చెబుతుంది వీటన్నిటిని కూడా త్వరలోనే ప్రజల ముందు పెడతాం అని చెప్పి బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, తుల భాస్కరరావు, గర్షకుర్తి విద్యాసాగర్, పొన్నం అనిల్ గౌడ్, రయికంటి కిరణ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపోటములు కేసీఆర్

# చరిత్ర ముందు చాలా చిన్నవి



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** గెలుపోటములు అనేవి కేసీఆర్ చరిత్ర ముందు చాలా చిన్నవని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో పుస్తక ప్రదర్శన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు తన గురించి తాను చెప్పుకోవడం ఇష్టముండదన్నారు. కేసీఆర్ గొప్ప గురించి సరిగా చెప్పకపోవడం మన తప్పేనన్నారు. ఇక్కడ లిల్లీ ఫుట్‌ల గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ చరిత్రలో సీఎం పదవి అనేది చాలా చిన్నదని.. సీఎం పదవి కేసీఆర్ కాలిగోటికి సమానమని.. కేసీఆర్‌కు తెలంగాణ తెచ్చిన యోధుడిగానే చూడడానికి నేను ఇష్టపడతానన్నారు. నాగార్జున సాగర్‌కు కిందకు జరిపిన ఆయనకు ఆంధ్రావాళ్లు మంత్రి పదవి ఇచ్చి గౌరవించారన్నారు. కేసీఆర్ ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ సాధిస్తే ఆయనకు ఇక్కడి పార్టీలు ఇచ్చిన గౌరవమేమిటి? అని ప్రశ్నించారు. కేసీఆర్ మీద కూడా ఎన్నికల్లో పోటీపెట్టడం బాధాకరమైన విషయమన్నారు. కేసీఆర్‌కు ఇక్కడి రాజకీయ పార్టీలు ఇచ్చిన గౌరవాన్ని చూసి బాధపడ్డానన్నారు. కొందరు కేసీఆర్‌పై రాసేందుకు ఎందుకు బిడియపడుతున్నారో చెప్పాలన్నారు. మార్క్స్, లెనిన్ గురించి చెప్పే వారు.. కేసీఆర్ గురించి ఎందుకు చెప్పడం లేదన్నారు. కేసీఆర్ ఏం చేసినా యజ్ఞంలా చేశారన్నారు. కేసీఆర్ ఉద్యమ పిచ్చి.. తెలంగాణ వచ్చాక కేసీఆర్ అభివృద్ధి పిచ్చి.. మిగతావి ఏవీ కేసీఆర్ అస్సలు పట్టించుకోలేదన్నారు. రాజకీయాలను కేసీఆర్ అస్సలు పట్టించుకోలేదని.. మన నాయకుడి గురించి మనం రాసుకోవడానికి ఇబ్బంది ఏంటీ అన్నారు. ఒకే భాష మాట్లాడే వారికి రెండు రాష్ట్రాలు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గెలుపు, ఓటములు కేసీఆర్ చరిత్ర ముందు చాలా చిన్నవని.. కేసీఆర్ పద్నాలుగేళ్ల పోరాటం ప్రతి రోజూ ఒక పుస్తకం రాయొచ్చన్నారు. సార్ దృష్టిలో 2009 డిసెంబర్ 9నే తెలంగాణ వచ్చిన రోజు అని.. అప్పట్నుంచే కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గురించి ప్రణాళికలు రచించారన్నారు. అప్పుడు కొందరు నవ్వుకున్నారని.. అప్పుడు కేసీఆర్ వేసుకున్న ప్రణాళికలు రాష్ట్రం వచ్చిన తర్వాత అమలయ్యాయన్నారు.

## భగవతి పాఠశాలలో

## మంటలేని వంటకాల ప్రదర్శన...







**కరీంనగర్ టౌన్, డిసెంబర్4(ది క్రైమ్ న్యూస్):** భగవతి పాఠశాలలో ఆరోగ్యం పట్ల మనకు ఉండాల్సిన అవగానను గుర్తుచేస్తు మంచి వంటకాలతో మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందనే విషయాన్ని తెలియజేయడానికి విద్యార్థులు మంట లేకుండా చేసే వంటకాలను తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు పాల్గొని ప్రారంబించారు. విద్యార్థులు స్వయంగా అప్పటికప్పుడు తయారు చేసిన వంటకాల గురించి ప్రస్తావించారు. నేటి సమాజపు ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయని, పూర్వకాలంలో ఎక్కువగా సహజసిద్ధంగా లభించేటువంటి పండ్లు, కూరగాయలు, రోటిపచ్చడిలను, సిరిదాన్యాలను తీసుకోవడం వల్లనే ఎంతో ఆరోగ్యవంతంగా ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఎనిమిదవ మరియు తొమ్మిదవ తరగతుల విద్యార్థులు పాల్గొని వివిధ రకాలైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.వివిధ రకాల ఆకృతులతో పండ్లు, కూరగాయలను అందంగా తీర్చిదిద్దారు. వీటి వల్ల కలిగే ఆరోగ్య లాభాల గురించి, వారు తయారు చేసిన వంటకాలలో ఉపయేగించిన వస్తువుల గురించి విద్యార్థులుచక్కగావివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శనలో

## ఆర్విన్ ట్రీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ టౌన్, డిసెంబర్4(ది క్రైమ్ న్యూస్):** జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శన, సెమినార్ పోటీలు సెయింట్ జార్జ్ పాఠశాలలో 3రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం విద్యార్థులు శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచడం,వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష్యంగా, ఉత్సాహపూర్వకంగా జరిగింది.ఈ ప్రదర్శన లో ఆర్విన్ ట్రీ పాఠశాల రెండు బహుమతులను గెలుచుకుంది. ఆరవ తరగతి విద్యార్థిని ఎన్. నియా "నీటి శుద్ధీకరణ" ప్రక్రియను ప్రదర్శించి, వివరించి మూడవ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా సెలెక్ట్ కావడం అభినందనీయం. మరోవైపు 9వ తరగతి విద్యార్థిని ఈ వైష్ణవి "మిల్లెట్స్" గురించి ఉన్నతమైన అవగాహనతో మిల్లెట్స్ ప్రాముఖ్యతపై సెమినార్లో మూడవ బహుమతి గెలుచుకుంది. ఈ విద్యార్థుల ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభించాయి. ఈ విజయాలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తాయి పాఠశాల తరఫున వారి శాస్త్ర సంబంధిత ప్రదర్శనలు ప్రోత్సహించడంలో సైన్స్ టీచర్స్ జె.శివ నాగేశ్వర్, ఎం.శ్వేత కృషి కూడా ప్రశంసనీయమైనది. పాఠశాల చైర్మన్ బి రమణ రావు విద్యార్థుల సృజనాత్మక శక్తికి , ప్రతిభ ఎంతో గొప్పదని అభినందించారు.

## మానకొండూర్ యువజన

## కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోండ్ర సురేష్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రానికి చెందిన కోండ్ర సురేష్ యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2020 డిసెంబర్ లో యువజన కాంగ్రెస్ కు సంబంధించి ఆన్లైన్ ద్వారా ఎన్నికలు నిర్వహించగా నాలుగేళ్ల తరువాత మళ్లీ ఆన్లైన్ ద్వారా రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పడాల రాహుల్, నియోజకవర్గ అధ్యక్షులుగా అట్ల అనిల్, మానకొండూరు మండలాధ్యక్షుడిగా కొండ్ర సురేష్ గెలుపొందినట్లు బుధవారం ఫలితాలు వెలుబడ్డాయి. ఈ సందర్భంగా కొండ్ర సురేష్ మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు,కార్యకర్తలు కోండ్ర సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజకీయ నాయకుల్లో రోశయ్య ఆదర్శం



**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**
**- హుస్నాబాద్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి వేడుకలు**

**సిద్దిపేట :**
రాజకీయాల్లో రోశయ్యది విశిష్టమైన వ్యక్తిత్వమని, ఎవరైనా రాజకీయాల్లో ఎదగాలని అనుకుంటే రోశయ్య ఆదర్శమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద రోశయ్య చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలపై మాటల తూటాలు పేల్చడంలో రోశయ్య దిట్ట అని, దూరదృష్టి తో ఆలోచనలు చేయడంలో రోశయ్య నిష్ణాతులు అని అన్నారు. వారి లాగే శ్రమపడే విధానం, సమస్య స్ఫూర్తి, ఆర్థిక పరిపుష్టి ఉంటే జీవితంలో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, ఆర్డీవో, తహశీల్దార్, ఇతర ముఖ్య నేతలు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపాలి

**- ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్ ను విముక్తి కల్పించండి**
**- హిందూ ఐక్య వేదిక**
**- కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**




**సిద్దిపేట :**
బంగ్లాదేశ్ లోని హిందువులు, ఇతర మైనార్టీలం దరిపై ఇస్లామిక్ ఛాందసవాదుల మహిళలపై దాడులు, హత్యలు, దోపిడీలు, దహనాలు, అమాన వీయ దౌర్జన్యాలు అత్యంత ఆందోళనకరమైనవని, బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపాలని హిందూ ఐక్య వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రభుత్వం, ఇతర ఏజన్సీలు దానిని ఆపడానికి బదులుగా కేవలం మూగ ప్రేక్షకులుగా మారాయన్నారు. బలవంతం వల్ల బంగ్లాదేశ్ లోని హిందువుల స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య మార్గాల ద్వారా లేవనెత్తిన గొంతును అణచివేసేందుకు వారిపై అన్యాయం, అణచివేత కొత్త శకం ఆవిర్భవిస్తున్నట్లు కనిపిస్తున్నదన్నారు. శాంతి యుత నిరసనల్లో హిందువులకు నాయకత్వం వహిస్తున్న ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్ ను బంగ్లాదేశ్ ప్రభుత్వం జైలుకు పంపడం అన్యాయమన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపి, చిన్మోయ్ కృష్ణదాస్ ను జైలు నుండి విడుదల చేయాలని మెదక్ హిందూ ఐక్య వేదిక పక్షాన బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశం, గ్లోబల్ కమ్యూనిటీ సంస్థలు బంగ్లాదేశ్ బాధితులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ రంగతిరుదాస్, వీరశైవ బలిజ సంఘం, వికాస తరంగానికి సంఘం, భగవత్ గీత్ సంఘం, వికాస తరంపరని సంఘం, బార్ అసోసియేషన్, రామచంద్ర మిషన్, వనవాస సంఘం సుంద, సుందర సంతు సంఘం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ వైపు రైతులను ప్రోత్సహించాలి

**- హార్టికల్చర్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ యాసమీన్ భాష - నర్మెట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన**



**నంగునూరు, డిసెంబర్ 4** అధికారులు రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాసమీన్ భాష అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ పనుల పురోగతి పైన, అదేవిధంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, పలువురు అధికారులు రైతులు, తదితరులు అన్నారు.




## క్షతగాత్రులకు న్యాయం చేయాలి




**- గుర్రాలగొంది మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ హరీశ్**
**- సిద్దిపేట ఆర్టీసీ డిపో ఎదుట గ్రామస్తుల బైఠాయింపు**
**- పోలీసులకు, గ్రామస్తులకు స్వల్ప వాగ్వాదం**
**- న్యాయం చేస్తామని పోలీసుల హామీ**

**సిద్దిపేట :** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురైన తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని గుర్రాలగొంది మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి హరీష్, మండల నాయకులు ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం మల్యాల చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఇద్దరు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుండగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు న్యాయం చేయాలని గ్రామస్తులంతా కలిసి బుధవారం సిద్దిపేట బస్సు డిపోకు వెళ్లగా వారికి ఎలాంటి భరోసా ఇవ్వకపోవడంతో గ్రామస్తులతో కలిసి డిపో ఎదుట వారు బైఠాయించారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు అక్కడకు చేరుకొని ధర్నా విరమింప చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో పోలీసులకు, గ్రామస్తులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పోలీసులు న్యాయం చేస్తామని సర్ది చెప్పడంతో వారు ధర్నా విరమించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయాలని డిపో మేనేజర్ ను అడిగితే అది ఎయిర్ విత్ బస్సు అని, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవాలని అంటున్నాడని తెలిపారు. గాయాల పాలైన వారు కనీసం చికిత్స కూడా చేసుకోలేని స్థితిలో ఉన్నారని, వారికి బస్సు ఓనర్ లేదా ఆర్టీసీ యాజమాన్యం చికిత్స చేయించాలని కోరారు. వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు.


## నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతున్న నాయకులు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**చేర్యాల, డిసెంబర్ 4**
చేర్యాలను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష ను కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకుండా ప్రభుత్వం,స్థానిక నాయకులు లోపాయి కారీగా ఏకమై అధికార కాంగ్రెస్ పార్టీ జేఏసీ పేరుతో కాలయాపన చేయడానికే మరియు నామినేట్ పదవుల పొందడానికే పాకులాడుతున్నారు తప్పా రెవెన్యూ డివిజన్ సాధన కోసం కాదని వారు వ్యవహరించే తీరులో అర్థమవుతున్నదని దీనిని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు,ప్రజాసంఘాలు ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున చేర్యాల సిపిఎం కార్యాలయంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన చేర్యాల ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నీరుగార్చే విధంగా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాన్ని మరిచిపోయి వ్యవహరించడం సరైంది కాదని, దీనికి తోడు ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఇదే అదునుగా తీసుకొని అధికార పార్టీ జేఏసీగా ఏర్పడి ఎవరికి వారు తమ సొంత ప్రయోజనం కాపాడుకోవడం కోసం రాబోయే రోజుల్లో నామినేట్ పదవులను పొందే స్వార్థ బుద్ధి తో వ్యవహరిం చుతున్నారు తప్పా రెవెన్యూ డివిజన్ సాధించాలని చిత్తశుద్ధితో కాదని అర్థమవుతున్నదని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించే అంశంలో సిపిఎం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని పైరవీలతో రెవెన్యూ డివిజన్ ఎప్పుడు సాధించుకో లేమని ఇందుకు ప్రతిపక్ష పార్టీల తో, ప్రజా సంఘాలతో ఉమ్మడి పోరాటమే మార్గమని ఈ పోరాటాల్లో ప్రతిపక్ష పార్టీలు ప్రజలు ప్రజాసంఘాలు చేర్యాల ప్రాంతం మేధావులు కలిసి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,బద్దిపడిగా కృష్ణారెడ్డి,ఆత్తిని శారద,సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నకోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరవింద్



**చిన్నకోడూరు, డిసెంబర్ 4**
చిన్నకోడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరవింద్ ఎన్నికయ్యారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చక్రధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసాం

- 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బస్టాండ్ వద్ద 4 ఎకరాల 31 గుంటల భూమి బస్ డిపో కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
- గుజరాత్ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు కేంద్ర మంత్రులు సిద్ధమా
- 66 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించాం
- రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- పేదవాడికి విద్య ఉపాధి వస్తే ఒక తరం బాగు పడుతుంది
- పెద్దపల్లి జిల్లాలో నేడు డిపో ఏర్పాటు చేశాం, రేపు రామగుండానికి విమానాశ్రయం తెస్తాం
- పెద్దపెల్లి జిల్లాలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోనే యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసామని, ప్రభుత్వ రంగంలోనే ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మన యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ పై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గ సహచరులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది.యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపెల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు జిల్ల కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు. పెద్ద కాల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో యువతకి నైపుణ్యత అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కిమ్స్ హాస్పిటల్, లక్ష్యా సంస్థ, రెడింగ్ టన్, లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ,అర్ బిందు ఫార్మా బ్లూ వీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డీ.ఈ.ఈ.టి ( డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ) ను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించారు. విద్యార్థులకు, యువకులకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను సీఎం ఆవిష్కరించారు. అనంతరం యువ వికాస విజయోత్సవ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశామని తెలిపారు.గతంలో 2 పర్యాయాలు పాలించిన కేసిఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేసిఆర్ మాత్రం ఎకరం పొలంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని, రైతాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేను గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని సీఎం రేవంత్ గుర్తు చేశారు.పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయ రమణారావు , మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1024 కోట్ల మంజూరు అయ్యాయని ,రోడ్లు భవనాల శాఖ , సాగు నీటి పారుదల శాఖ, ఆర్టీసీ బస్సు డిపో వంటి అభివృద్ధి పనులు మంజూరు చేసుకున్నామని, స్థానిక నాయకుల ఇచ్చిన నివేదిక పరిశీలించి సానుకులంగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తుమ్మిడి హెట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారు.గత ప్రభుత్వాలు ధాన్యానికి బోనస్ ఎందుకు ఇవ్వలేక పోయాయో ప్రజలు ఆలోచించాలని, అత్యధికంగా 2 లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపెల్లి జిల్లాలో ఉన్నారు, 95 శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55 వేల 143 ఉద్యోగాలు భర్తీ చేసామని, హెూం శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, గ్రూప్స్, రెవెన్యూ శాఖ పశ్చిమవర్ధక శాఖ పంచాయతీ శాఖ మొదలగు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను నింపామని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పని చేశారు, ఏ సంవత్సరమైనా గుజరాత్ రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చారా? చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వం లక్షా 2 వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం ,నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా , కోయిల్ సాగర్ , ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, కాళేశ్వరం ఎలా ఉన్నాయో కేసిఆర్ చూడాలని అన్నారు.కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామని అన్నారు. గతంలో ఐకెపి కేంద్రాలు తెరవమంటే ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, వరి వేస్తే ఉరి వేసుకోవాలని అని కర్కషంగా చెప్పింది కేసీఆర్ కాదా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజ మద్దతు ధర తో పాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల 35 వేల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.స్వయం సహాయక సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళల







ను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. గతంలో విశ్వవిద్యాలయాలను కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విశ్వ విద్యాలయాలో వీసి లను నియమించడమే కాకుండా 11 వేల టీచర్ల నియామకం పూర్తి చేసి మారు మూల ప్రాంతాల్లోని పాఠశాలలో కూడా టీచర్లను ఏర్పాటు చేశాంమని, ప్రతి పేదవాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాలలో లేవో పరిశీలించి మంజూరు చేస్తామని,శాతవాహన విశ్వవిద్యాలయానికి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నాం, 40 శాతం డైట్ చార్జిలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10 లక్షల మంది ఆడబిడ్డ ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్ల ఖర్చు పెట్టామని,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని, ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారు.గతంలో వరంగల్, రామగుండం ఆదిలాబాద్ కొత్తగూడెం లో విమానాశ్రయాలు తేలేదు, నేడు ప్రజా ప్రభుత్వం వాటి ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు.95 శాతం కులగణన పూర్తి చేసుకున్నాం, కెసిఆర్ ఎందుకు కుల గణన లలో పాల్గొనడం లేదో బీసీ సంఘాలు ప్రశ్నించాలని అన్నారు.రాజీవ్ గాంధీ మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించారు, మహిళలకు సముచితమైన స్థానం ఉండాలని అన్నారు. సిద్దిపేట జిల్లా లో కో-కోకోలా ఫ్యాక్టరీ ప్రారంభించాం, భవిష్యత్తులో మంథని ప్రాంతానికి మరో కోకోకోలా ఫ్యాక్టరీ తెస్తామని చెప్పారు.అంతకుముందు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్..

### లైట్ వాలెట్ పరిమితి రూ.5వేలకు పెంచిన ఆర్‌బీఐ




యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్‌లో ఇంటర్‌నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్‌లైన్‌లోనూ చెల్లింపులు చేయొచ్చన్నమాట. ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్‌లైన్ ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను ఆర్‌బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేనంత వరకు ఆఫ్‌లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్‌లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నది.

## ఈ నెల 9 నుంచి సమావేశాలు..

### నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 9న మొదలవనున్నాయి. ఈ మేరకు సమావేశాలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జారీ చేశారు. డిసెంబర్ 9న ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత బీఏసీ సమావేశం జరుగుతుంది. అయితే, సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయన్న విషయంలో స్పష్టత లేదు. బీఏసీ సమావేశంలో ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నది. శాసనసభతో పాటు మండలి సైతం ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు సమావేశం జరుగనున్నది. ప్రభుత్వం పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చకు సిద్ధమవుతున్నది. మరో వైపు బీఆర్‌ఎస్ సహా ఇతర ప్రతిపక్షాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన, పథకాల అమలుపై నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయి. అసెంబ్లీలో కొత్త ఆర్‌ఓఆర్ చట్టం, కులగణన సర్వే, బీసీ రిజర్వేషన్, పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లతో పాటు కొత్త చట్టాలపై అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉండగా.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, రైతు భరోసా, పించన్ల పెంపు, రుణమాఫీ తదితర అంశాలపై రేవంత్ సర్కారును నిలదీసేందుకు బీఆర్‌ఎస్ కసరత్తు చేస్తున్నది.

## శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో

### శాస్త్రోక్తంగా అనాథప్రేత సంస్కరణలు..




**శ్రీశైలం:** శ్రీశైల మహాక్షేత్రంలో శివైక్యం పొందిన వారి అంత్యక్రియలను గౌరవప్రదంగా నిర్వహించేందుకు అవసరమైన కైలాస రథాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఈవో చంద్రశేఖర్ ఆజాద్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పరిధిలో దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బందింతో పాటు స్థానికులు, భక్తులు మరణించిన సందర్భాల్లో పార్థీవ దేహాన్ని శానిటేషన్ ట్రాక్టర్లలో తీసుకువెళ్లడం బాధాకరమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి.. కైలాస రథం ఏర్పాటుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అప్పటి వరకు నూతనంగా ఓ ట్రాక్టర్ వాహనాన్ని ఏర్పాటు చేసి అంతిమయాత్రలకు అనుమతించాలని సూచించారు. అదే విధంగా క్షేత్ర పరిధిలో మరణించిన వారిని ఖననం చేయడానికి మాత్రమే అనుమతులు ఉన్నాయని, పూడ్చడంతో పాటు సమాధులు నిర్మాణాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. కాశీ మహాక్షేత్రంలో కూడా మృతదేహాలను కేవలం ఖననం చేస్తున్నారని.. అదే విధంగా పలు అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ ప్రాంతాల్లో కూడా పూడ్చడం వంటి సాంప్రదాయాన్ని నిలిపివేస్తున్నారన్నారు. మృతదేహాలను పూడ్చి సమాధులు నిర్మించదలచిన వారు క్షేత్రానికి దూరంగా ఉండే గ్రామాల్లో అంత్యక్రియలు చేసుకునేందుకు కూడా దేవస్థానం వాహనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మల్లమ్మ కన్నీరు డంపింగ్ యార్డు వద్ద 50 సెంట్ల స్థలాన్ని ప్రత్యేకంగా స్మశానవాటికకు కేటాయించి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వామిఅమ్మవార్ల దర్శనార్థం కాలినడకన వస్తూ మార్గమధ్యలో శివైక్యం చెందిన వారి బంధుమిత్రులకు సమాచారం అందించి వారి స్వస్థలాలకు మృతదేహాన్ని ఉచితంగా చేరవేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అదే విధంగా శివ సన్నిధిలో ప్రాణాలు కోల్పోతున్న సాధువులు, యాచకులు, అనాథుల మృతదేహాల అంతిమయాత్రను దేవస్థానం బాధ్యతా హిందూ సాంప్రదాయం ప్రకారం పురోహితులచే అంతిమ సంస్కారాలన్నీ శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో ఆజాద్ తెలిపారు. ఇలాంటి మహత్కార్యాన్ని తలపెట్టిన దేవస్థానం వారికి ధన, వస్తు రూపేణ విరాళాలు ఇచ్చేందుకు దాతలు నేరుగా ఈవో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

- అయ్యప్ప ఆశీస్సులతో అభివృద్ధికి కృషి
- పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- ఘనంగా సామూహిక కన్ని స్వాముల పూజ





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** డివిజన్ కేంద్రం నుండి మహబూబాబాద్ రోడ్ కెవిబి నగర్ లో కొలువై ఉన్న హరిహర క్షేత్రంఅయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 9.00 గంటల నుండి కన్ని స్వాముల పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం కు స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిది గా విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ కన్ని స్వాములతో ప్రత్యేక పూజ నిర్వహించడం భక్తి భావాన్ని పెంపోందింప జేయడం అభినందనీయం అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని అయ్యప్ప ఆశీస్సులతో పట్టణ,నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తా నని ప్రజలకు అయ్యప్ప దీవెన లు ఉండాలని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, కేరళ తాంత్రి వర్యులు రంజిత్ పొట్టి లు అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలు, వివిధ పళ్ళు గంధం, విభూతి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు మంత్రోక్తంగా, తాంత్రికవిధానం లో, స్వామి వారి చరిత్ర, పడిపూజ పడిపాట భజన పాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, మాట్లాడుతూ కన్ని స్వామి అంటే స్వామికి ఎంతో ప్రియం అని మాలిగై పురాత్తమ్మ కు మాట ఇచ్చిన ప్రకారం ఎప్పుడైతే నా దర్శనం కు మొదటి సారి మాల వేసుకున్న కన్ని స్వామి రాడో ఆ యేడు నిన్ను వివాహం చేసుకుంటా అని మాట ఇచ్చాడని ఇందుకు తార్కనం గా ఆ స్వామి శరంకుత్తి లో కన్ని స్వామి కుచ్చిన బాణంలను చూసి వెనుతిరిగి వెళ్లిపోతడని నాటి నుండి నేటి వరకు ప్రతి యేడు లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహం కు పాత్రులు అవుతున్నారని అన్నారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్ని స్వాములు గురు స్వాములతో పాటు ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, ఆలయనిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ బిజ్జాల వెంకటరమణ వల్లపు మధు రేగురి శ్రీను,ఇమ్మడి రాంబాబు,తల్లాడ హీరాధర్, దొడ్డ రఘు, కందుకూరు హరి ప్రసాద్, అన్నదాత చీదర మహేష్ నీలిమ, దారం లత సీనియర్ స్వాములు,కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, హమ్య నాయక్, విజయ్ పాల్ రెడ్డి, కొనుగంటి కృపాకర్ రాజు, బిజ్జాల అనిల్, చింతల సురేష్ నిమ్మల శేఖర్, బట్టి కమల్ ట్రస్ట్ సభ్యులు, విగ్రహ దాతలు, మెట్టు దాతలు, భక్తులు, సివిల్ స్వాములు,సుమారు వేయి మంది పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువుల కోసం కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక

# కరీంనగర్‌లోభారీ ర్యాలీ... కలెక్టరేట్ ఎదుట నిరసన

- బంగ్లాదేశ్‌లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారు..?
- హిందువులకు రక్షణ అడిగితే.. ఇస్కాన్ స్వామీజీని జైల్లో వేయడం అన్యాయం..
- వరదలోస్తే మతం చూడకుండా అన్నం పెట్టినోళ్ల పై దాడులు చేయడం ఏం సంస్కృతి...?
- బంగ్లాదేశ్ హిందువులపై వెంటనే దాడులు ఆపాలి
- హిందువులకు రక్షణ కల్పించాలి - పీఠాధిపతులు,హిందూ ఐక్య వేదిక నేతల వ్యాఖ్యలు





**కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 04(క్రైమ్ న్యూస్):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన అశేష హిందూ జన సమూహం తో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజురోజుకీ అధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇవి తీవ్రమైన ఆందోళనకరమైన విషయమని, దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలోస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా . రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా"ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి..

- సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన.
- కలెక్టరేట్ ముందు ఆశాల నిరసన..




**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి) :** వైద్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు గత రెండేళ్ల క్రితం లెప్రసి,పల్స్ పోలియో ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ,వాటిని చెల్లించిన పిదపనే కొత్త సర్వేలను చేయించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశాలు పెద్ద ఎత్తున చేరుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. కలెక్టరేట్ లోకి వెళ్లి సంబంధిత అధికారి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇద్దామన్న ఆశాలను లోనికి వెళ్ళనియకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ0 మా సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆశాలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఆశాల సర్వే డబ్బుల విషయంలో మా నాయకులు కమిషనర్ కార్యాలయం అధికారులు డబ్బులు విడుదల చేశామని చెబుతు ప్రొసీడింగ్ ఆర్డర్ చుపెట్టారని జిల్లా అధికారులను అడిగితే మాకు రాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ప్రోసిండింగ్ ఆర్డర్ ఉంటే డబ్బులు రాలేదని జిల్లా అధికారులు సమాధానం చెబుతున్నారని ప్రభుత్వ అధికారులు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని సులోచన మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా మళ్ళీ డిసెంబర్ 2 నుండి మళ్ళీ లెప్రసి సర్వేలు చేయమనడం సమంజసం కాదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి పిదపనే కొత్త సర్వేలు చేస్తారని, ప్రభుత్వం ఈ విషయంలో ఆశాలకు న్యాయం చేయాలని ఇందూరి సులోచన కోరారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కి ఆశాలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య,పద్మ, స్వప్న, రజిత, స్వప్న,విజయ, జమున, రూప, యశోద, లక్ష్మి, అనూష,జ్యోతి, సుశీల, భాగ్య,భాగ్యలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు..

## బైండోవర్ ఉల్లంగిచడంతో

### లక్ష రూపాయల జరిమానా.. విధింపు..




**జగిత్యాల( ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ):** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేయగా, అతను బైండోవర్ ను అతిక్రమిస్తు మళ్ళీ గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానా విధించడం తో ఈరోజు ఇదునూరి చందు లక్ష రూపాయలు చలానా కట్టి ఆ రసీదు ను ఎక్సైజ్ సీఐ సర్వేష్ కు అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం, అమ్మడం,రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..ద

## బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20 మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఫిర్యాదు చేసేందుకు పాడి కౌశిక్‌రెడ్డి పీఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఆయన పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఇవాళ ఉదయం ఫోన్ చేస్తే 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారన్నారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని సీఐకి ఉంటుందని.. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఓ మిత్రుడి పార్టీకి వెళితే శివధర్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేసి.. అక్కడికి పోలీసులను పంపారని.. నా దగ్గర డ్రగ్స్ పెట్టించి కేసు పెట్టించాలని శివధర్ రెడ్డి ప్రయత్నించారన్నారు. సీఎం రేవంత్, శివధర్రెడ్డిపై కేసు నమోదు చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

## మార్నింగ్ వాక్‌కు వెళ్లిన వ్యక్తి.. ఇంటికి తిరిగి వచ్చేసరికి తల్లిదండ్రులు, సోదరి హత్య

**న్యూఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** ఒక వ్యక్తి మార్నింగ్ వాక్‌కు వెళ్లాడు. ఇంటికి తిరిగి వచ్చిన అతడు తన తల్లిదండ్రులు, సోదరి కత్తిపోట్లతో మరణించడం చూసి షాక్ అయ్యాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ట్రిపుల్ మర్డర్‌పై దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం అర్జున్ అనే వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మార్నింగ్ వాక్ తర్వాత తిరిగి ఇంటికి వచ్చాడు. 51 ఏళ్ల తండ్రి రాజేష్ కుమార్, 46 ఏళ్ల తల్లి కోమల్, 23 ఏళ్ల సోదరి కవిత కత్తిపోట్లతో మరణించడాన్ని చూసి షాకయ్యాడు. అతడి కేకలు విన్న స్థానికులు ఆ ఇంటి వద్ద గుమిగూడారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. పెళ్లి రోజు కావడంతో తన తల్లిదండ్రులకు విష్ చేసి తాను మార్నింగ్ వాక్‌కు వెళ్లినట్లు అర్జున్ తెలిపాడు. తిరిగి వచ్చే సరికి కత్తిపోట్లతో వారు చనిపోయినట్లు చెప్పాడు. మరోవైపు ఆ ఇంట్లో చోరీ జరిగిన ఆనవాళ్లు కనిపించలేదని పోలీసులు తెలిపారు. ఫోరెన్సిక్ బృందాలను రప్పించి ఆధారాలు సేకరించారు. ముగ్గురి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో దుర్మార్గాపు పాలన సాగుతుంది

- హామిలు నేరవెర్చాలనీ ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో దుర్మర్గాపు పాలన సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలు చెయాలని డిమాండ్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్త టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ ప్రజా వంచన నిరసనగా దీక్ష ను మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ చేపట్టారు. నిరసన దీక్ష ప్రారంభం కాగానే మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ని బలవంతంగా అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల హామిలతో అధికారంలోకి వచ్చిందని హామిలు అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు లు చేస్తున్నరన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చంతా వరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన దీక్షను కొనసాగించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గోపు అయులయ్య యాదవ్ నారాయణదాసు మారుతి బొడ్డుపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి పిల్లి రమేష్ జడ్సన్ సట్టు శ్రీనివాస్ కుడుదుల శ్రీనివాస్ దాసరి అనంద్ కొడి రామకృష్ణ సారయ్య జిట్టవేన ప్రశాంత్ కుమార్ అవునూరి వెంకటేష్ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవా కార్యక్రమాలతో..

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడులు...

- వైరా ఆర్యవైశ్య మండల మహాసభ ఆధ్వర్యంలో..
- స్వర్గీయ రోశయ్య గొప్పతనాన్ని స్మరించుకున్న ఆర్యవైశ్య పెద్దలు..

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ బుధవారం స్వర్గీయ కొణిజేటి రోశయ్య 3 వ వర్ధంతిని సామాజిక సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించారు.. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ఆయన పాలనను ఆయన గొప్పతనాన్ని ఆర్యవైశ్య పెద్దలు స్మరించుకున్నారు.. ఉమ్మడి రాష్ట్ర ప్రజలతోపాటు సామాజిక వర్గానికి కూడా కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టారన్నారు.. వైరా ఆర్యవైశ్య మండల మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ నాయకులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన .వైరా వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో కొణిజేటి రోశయ్య కి తొలుత 2 నిమిషాలు మౌనం పాటించి,ఘనంగా నివాళులు అర్పించారు.. రోశయ్య చేసిన పదవుల గురించి, ఆయన అసెంబ్లీలో ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనుభవం కలవారిని...మన ఆర్య వైశ్యుల లో ఇలాంటి నాయకుడు ని కోల్పోవడం బాధాకరం ఆర్యవైశ్య పెద్దలు చేసిన ప్రసంగంలో కొనియాడారు ... కార్యక్రమ అనంతరం దాతల సహకారంతో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు కుట్టు మిషన్లు, నిత్యావసర సరుకులు అదే విధంగా వైరా బస్టాండ్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూర్తి వైరా ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ,పట్టణ అధ్యక్షులు దారా వెంకట కృష్ణ, ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నూకల వాసు వనమా చిన్ని గారు, కొణతాల పల్లి సుబ్బారావు, నూకల ప్రసాద్, వజినేపల్లి చక్రధర్ , మిట్టపల్లి వినోద్ కుమార్ , మిట్టపల్లి వెంకట రమణ, మిట్టపల్లి శివ , మిట్టపల్లి నాగేశ్వరరావు మిట్టపల్లి విజయ్ కుమార్, మిట్టపల్లి నాగేశ్వరరావు (గోల్డ్), కొప్పు రావూరి శబరి నాథ్ ,గజ్జల కృష్ణమూర్తి కొణతాలపల్లి నాగేశ్వరరావు , కొణతాలపల్లి నగేష్ ,తెల్లాకుల సందీప్ కొల్లా రాంబాబు, సముద్రాల మురళీ కృష్ణ యంద్రపుడి శివ శంకర్ ,వేముల కిషోర్ మాలె ఉదయ్ తేజ చల్లా వెంకటరమణ , జల్లా అవినాష్, బోణాల సాయి నిఖిల్ ,గ్రంధి లక్ష్మి నర్సయ్య, బండారు భాస్కర్ రావు కొత్తూరు రమణ, రాయపూడి వెంకటేష్, పెనుగొండ రామారావు, కొప్పు రావూరి సత్యనారాయణ ,నంబూరి ప్రసాద్ వైరా మండల ఆర్య వైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత ,రాయల రోజా, మిట్టపల్లి మహా లక్ష్మి మిట్టపల్లి పద్మజ, రాయల అన్నపూర్ణ, కొదుమూరు భాగ్యలక్ష్మి గారు, నూకల అన్నపూర్ణ గారు ఇతర ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు...





# ఐతే ఓకే.. డిప్యూటీ సీఎం పదవికి షిండే అంగీకారం..!

**న్యూఢిల్లీ:(ది క్రైమ్ న్యూస్):** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టేందుకు ఆ రాష్ట్ర కేర్ టేకర్ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అంగీకారం తెలిపారు. షిండేను ఒప్పించేందుకు ఫడ్నవీస్ ఆయన ఇంటికి వెళ్లి జరిపిన చర్చలు ఫలించాయి. ఫడ్నవీస్ విజ్ఞప్తితో డిప్యూటీ సీఎం పదవి చేపట్టేందుకు షిండే ఒకే చెప్పారు. కాగా అంతకుముందు ప్రెస్‌మీట్‌లో ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ మధ్య జరిగిన సంభాషణ కలకలం రేపింది. 'మీరు, అజిత్ పవార్ రేపు డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారం చేస్తున్నారా..' అన్న మీడియా ప్రశ్నకు దీనిపై సమాధానానికి సాయంత్రం వరకు వేచి చూడాలని షిండే చెప్పారు. ఈ సమయంలో అజిత్ పవార్ స్పందిస్తూ తానైతే ప్రమాణస్వీకారం చేస్తానని అన్నారు. షిండేకు విషయం బోధపడటానికి సాయంత్రం వరకు సమయం పడుతుందని చమత్కరించారు. దాంతో షిండే.. అజిత్ పవార్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అజిత్ పవార్‌లా ఉదయం ఒక మాట, సాయంత్రం ఒక మాట తాను మాట్లాడలేనని వ్యాఖ్యానించారు. ఇద్దరు నేతలు నవ్వుకుంటూనే ఈ సంభాషణ కొనసాగించారు. అయితే ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎం పదవి చేపడుతానని స్పష్టంగా చెప్పకపోవడంతో కూటమిలో లుకలుకలు ఉన్నాయని ప్రచారం జరిగింది. దాంతో మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రేపు షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన సీఎం, డిప్యూటీ సీఎం ప్రమాణస్వీకారాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే ప్రెస్ మీట్ అనంతరం దేవేంద్ర ఫడ్నవీస్ ఏక్‌నాథ్ షిండే ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. బెట్టు చేయకుండా డిప్యూటీ సీఎం పదవి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫడ్నవీస్ విజ్ఞప్తితో డిప్యూటీ సీఎం పదవి చేపట్టేందుకు షిండే అంగీకరించారు.



# ఐఏఎస్ బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు వీఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ క్రమంలో ఆయన టీజీపీఎస్సీ చైర్మన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆయన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్నారు. ఇటీవల బుర్రా వెంకటేశంను టీజీపీఎస్సీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించగా.. ప్రభుత్వ ప్రతిపాదనలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ప్రస్తుత చైర్మన్, మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి పదవీకాలం ముగియగా.. ఆ స్థానంలో వెంకటేశంను నియమించింది. బుర్రా వెంకటేశం 1995 ఐఏఎస్ బ్యాచ్ అధికారి. ఆయన సర్వీస్ 2028 ఏప్రిల్ 10 వరకు ఉన్నది. ఇంకా మూడున్నరేళ్ల పదవీకాలం ఉండగానే వీఆర్ఎస్ తీసుకున్నారు. ఈ నెల 2న వీఆర్ఎస్? కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఆయన ఏప్రిల్, 2030 వరకు పదవిలో ఉంటారు. బుర్రా వెంకటేశం స్వస్థలం జనగామ జిల్లా ఓబుల్ కేశవపురం. నారాయణగౌడ్, గౌరమ్మ దంపతులకు జన్మించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన.. ఇంటర్‌లో హైదరాబాద్‌లో చదువుకున్నారు. ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చదువుకుంటూ హోం ట్యూషన్స్ చెప్పారు. 1990లో తొలి ప్రయత్నంలోనే సివిల్స్ రాసిన ఆయన.. సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో కొలువు సాధించారు. మళ్లీ 1995లో సివిల్స్ రాసిన జాతీయ స్థాయిలో 15వ ర్యాంక్, ఉమ్మడి ఏపీలో టాప్ ర్యాంక్ సాధించారు. 1996లో ఆదిలాబాద్ జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా చేరారు. ఆ తర్వాత వరంగల్ సబ్ కలెక్టర్‌గా, చిత్తూరు జాయింట్ కలెక్టర్‌గా, ఉమ్మడి ఏపీలో మెదక్, గుంటూరుతో పాటు వివిధ జిల్లాలకు కలెక్టర్‌గా సేవలందించారు. అలాగే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా, స్టేట్ టూరిజం డిపార్ట్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వివిధ హోదాల్లో పని చేశారు.

# లేడీ టీచర్‌ను మద్యం తాగాలని, స్మోక్ చేయాలని బలవంతం చేసిన ప్రిన్సిపాల్



**భోపాల్:** స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్న మహిళను ప్రిన్సిపాల్ వేధించాడు. మద్యం సేవించిన అతడు తనతో కలిసి మందు తాగాలని, సిగరెట్ కాల్చాలని బలవంతం చేశాడు. (%ూతీఅఅషఅజుఖ్రీ తన మాట వినని ఆమెను మరునాడు స్కూల్‌లో అవమానించాడు. మోకాళ్లపై కూర్చోమన్నాడు. ఆ ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేని ఆ టీచర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కాన్వెంట్ స్కూల్‌కు చెందిన ప్రిన్సిపాల్ క్షితిజ్ జాకబ్ పని సాకుతో ఉపాధ్యాయురాలిని బయటకు తీసుకెళ్లాడు. అక్కడ మద్యం సేవించిన అతడు మందు తాగాలని, స్మోక్ చేయాలని ఆమెను బలవంతం చేశాడు. అభ్యంతరం చెప్పిన ఆ టీచర్‌ను మరునాడు స్కూల్ ముందు అవమానించాడు. మోకాళ్లపై కూర్చోవాలంటూ వేధించాడు. కాగా, ఆ ఉపాధ్యాయురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండేళ్లుగా ఆ ప్రిన్సిపాల్ తనను వేధించడంతోపాటు తనపట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపించింది. ఉద్యోగం నుంచి తీసేస్తానని బెదిరించడంతో ఇప్పటి వరకు మౌనంగా ఉన్నట్లు తెలిపింది. తాజా వేధింపులను భరించలేక న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించినట్లు చెప్పింది. మరోవైపు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ స్కూల్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అలాగే అక్కడి సిబ్బంది స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. లేడీ టీచర్‌ను వేధించిన స్కూల్ ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి వెల్లడించారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పంజాల కృపసాగర్ ఎన్నిక...

**కరీంనగర్ టౌన్, డిసెంబర్4(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పంజలా కృపసాగర్ ఎన్నికైన్నారు. ఈ సంవత్సరం ఆగస్టులో జరిగిన ఈ ఎన్నికలు ఆన్లైన్ లో యువజన కాంగ్రెస్ సభ్యులు ఓటు హక్కు పొందిన ప్రతి సభ్యులు ఓటు వేసే అవకాశం కల్పించింది ఈ సందర్భంగా గెలుపొందిన కృపసాగర్ మాట్లాడుతూ, నన్ను ఓటువేసి గెలిపించిన ఓటర్లకు, యువజన కాంగ్రెస్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కు యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



# సమస్యలపై 'సబ్బని' గళం...

- విద్య, వైద్యం, ఉపాధికి తన వంతుగా వెంకట్ కృషి
- ప్రభుత్వం దృష్టికి సైతం సమస్యలను తీసుకెళ్తున్న సామాజికవేత్త
- హుజూరాబాద్ రాజకీయాల్లో నిత్యం కేంద్ర బిందువుగా సామాజికవేత్త
- యువత క్రీడల్లో రాణించాలని సందేశం.. తన వంతుగా ఆర్థిక సాయం...

**జమ్మికుంట డిసెంబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** హుజూరాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకట్ నిత్యం వేల మందికి ఆపదలో అవసరమైన రక్తాన్ని అందించడంలో ముందుంటారు. రక్తదానంలో రారాజుగా పేరు గాంచి.. బలమైన యువ నెట్‌వర్క్ కలిగిన .. వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో నిత్యం కేంద్ర బిందువుగా మారుతున్నారు. సంప్రదాయ రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా భిన్నమైన శైలిలో ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశంతో నిత్యం ప్రజల కోసం కార్యక్రమాలు చేపడుతున్నారు ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్. సరికొత్త రాజకీయాలకు నాంది పలుకుతూ.. ప్రజా సమస్యలపైన తన గళం వినిపిస్తున్నారు. సామాన్యుడి 'వాయిస్'గా తన వాయిస్‌ను ప్రభుత్వానికి వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజలకు మౌలికంగా అవసరమైన పనులు చేయాల్సిందేనని కోరుతూ.. ఆ విషయాలపై స్థానిక లీడర్లు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నలను సంధిస్తున్నారు.




### అభివృద్ధికి అడుగులు పడాల్సిందే

హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు బలంగా పడాలని కాంక్షించే వ్యక్తిగా సబ్బని వెంకట్ ముందు వరుసలో ఉన్నారు. అందుకే సందర్భం దొరికిన ప్రతిసారి ప్రజల తరఫున నియోజకవర్గ అభివృద్ధికి కావల్సిన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఇటీవల హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వాస్పత్రులను సందర్శించిన వెంకట్.. కార్డియాలజిస్టు(గుండె వైద్య నిపుణుడు) ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. దాంతో పాటు హన్మకొండ, కరీంనగర్ జిల్లాకేంద్రాల మధ్యన ఉన్న హుజూరాబాద్ లో మెడికల్ కాలేజీ ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు సైతం వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు.

### వైద్యం పేదలకు భారం కాకూడదనే..

వైద్యం ప్రజలకు భారం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వాలు పని చేయాలని సబ్బని వెంకట్ కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపైన సర్కారు చిత్తశుద్ధితో దృష్టి సారించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే వైద్య సిబ్బందికి ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహించాలని ప్రతిపాదించారు. సాధారణ స్కూల్ బస్సు డ్రైవర్ కు సైతం ఫిట్ నెస్ టెస్ట్ నిర్వహించిన తర్వాతనే చోదకుడిగా అవకాశం కల్పిస్తారని, ఈ నేపథ్యంలోనే ప్రజల ఆరోగ్య సంరక్షకులుగా ఉండాల్సిన ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అంటున్నారు. దాంతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నాయకులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్తున్నారు. పదునైన మాటలతో ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్నారు.

### యువతలో బలమైన ఇమేజ్ కలిగిన వెంకట్..

యువతను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు తన వంతు సాయం చేస్తున్నారు. దివంగత కోచ్ లవణ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ తన సొంత ఖర్చుతో నిర్వహించిన వెంకట్.. ఇటీవల హాకీ టోర్నమెంట్ నిర్వహణకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద యువతి మానస కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇప్పించారు. తన అనుయాయుల ద్వారా సదరు యువతికి రూ.2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ క్రమంలోనే హుజూరాబాద్ స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ ఇన్‌చార్జిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీపై హితవు పలికారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యేనో, ఎంపీనో, నాయకులో అవసరం లేదని పంచాయతీ కార్యదర్శి సైతం అవి అందజేయవచ్చునని, నాయకులు, ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన విషయాలపైన మాట్లాడాలని, సంబంధిత శాఖల మంత్రుల వద్దకు వెళ్లి ప్రతిపాదనలు అందించాలని సూచించారు. కాగా, సబ్బని వెంకట్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. ఎలాంటి పదవి లేనప్పటికీ ప్రజల తరఫున అభివృద్ధిని కాంక్షిస్తూ తన గళాన్ని వినిపిస్తున్న వెంకట్ భవిష్యత్తులో నాయకుడిగా డెఫినెట్‌గా ఎమర్జ్ అవుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణులను నియమించాలని కోరుతూ హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహకు వినతి పత్రం సమర్పించారు. త్వరలో కార్డియాలజిస్టులను నియమిస్తామని మంత్రి హామీనిచ్చినట్టు వెంకట్ వెల్లడించారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం...

**- యువకులను మోసం చేసి, ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు: మట్ట పవన్ రెడ్డి బీజేవైఎం నాయకుడు**

**ఇల్లందకుంట డిసెంబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందని, దీనికి నిరసనగా ఈరోజు బీజేవైఎం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకుడు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అనేకరకాల హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని, ముఖ్యంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కింద ఇస్తానని చెప్పడం జరిగిందని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా యువకులను తీవ్రంగా మోసం చేశాడని పవన్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టాడు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మరిచి చిల్లర మల్లర మాటలతో రాష్ట్ర పరువు తీస్తున్నాడని ఆరోపించాడు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని చురకంటించాడు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, మురహరి గోపాల్,చల్ల జగన్ రెడ్డి,చదువు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు

**- ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న ప్రభుత్వం - ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలో పెద్దపల్లి యువ వికాసం కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న తరుణంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థి సంఘాల నాయకులను ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, పిడిఎస్ యు జిల్లా నాయకులు బరిగల ప్రసన్న లను పోలీస్ యంత్రాంగం అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ ఉరికొయ్యలు చెరసాలలు ఉద్యమాన్ని ఆపలేవని, అక్రమ అరెస్టులు పోరాటాలను ఆపలేవని, ఎంత అణచివేస్తే అంత పైకి లేస్తామని ఆయన అన్నారు. పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని, గురుకుల , సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలలో, కళాశాలలో కనీస వసతులు కల్పించాలని, పోరాటాలు చేస్తున్న, ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ప్రభుత్వానికి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలే తప్ప ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందనడానికి ఈ అక్రమ అరెస్టులే సాక్ష్యమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని, గురుకుల ,సంక్షేమ హాస్టల్లోని



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలలలో, కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు .

## బిజెపి సభను విజయవంతం చేయండి..

**- ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా ఉపాధ్యక్షుడు**



**జమ్మికుంట డిసెంబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం కోసం రేపు సాయంత్రం 4 గంటలకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రానున్నారని తెలిపారు. కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని సంపత్ రావు ఒక ప్రకటనలో కోరారు.

## ముందస్తు అరెస్టులు



**ముత్తారం.డిసెంబర్.04.(ది క్రైమ్ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ సీఎం పర్యటన నేపథ్యంలో ముత్తారం మండలంలోని బిఆర్ఎస్,బిజెపి నాయకులను తెల్లవారుజామున అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.సాయంత్రం అయిన వారిని విడుదల చేయకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ అరెస్ట్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తే చంద్రమౌళి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య, నాయకులు నూనె కుమార్, పేయ్యల కుమార్, తదితరులున్నారు.

## అడవి శ్రీరాంపూర్లో కూలిన గోడ



**ముత్తారం.డిసెంబర్.04.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూమి కంపించిన సూమరు గంట తర్వాత అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోట నారాయణ ఇంటి ఆవరణలోని పాత గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరుగలేదు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా గైకోటి రాజు...



**ఇల్లందకుంట డిసెంబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షుడిగా గైకోటి రాజు ఎన్నికయ్యారు. మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన యువనేత యూత్ కాంగ్రెస్‌లో కీలకంగా వ్యవహరించగా, మండల ఉపాధ్యక్షుడిగా బుధవారం ఎలక్టయ్యారు. ఈ సందర్భంగా పోటీలో తనకు మద్దతు తెలిపి తనను ఉపాధ్యక్షుడిగా గెలిపించిన ప్రతి ఒక్కరికీ, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు గైకోటి రాజు ధన్యవాదాలు తెలిపారు.

# నెలకు రూ.1000తోనే రూ. 8లక్షలు సంపాదించే అవకాశం.. పైగా పూర్తిగా పన్ను రహితం..

మీరు ఏదైనా మంచి పథకంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నారా? అది మీరు వెచ్చించే ప్రతి రూపాయి తిరిగి అధిక మొత్తంలో రాబడి రావాలని కోరుకుంటున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. ఈ పథకంలో పెట్టుబడికి గ్యారంటీ వడ్డీతో రాబడిని అందించే బెస్ట్ స్కీమ్ ను మీకు అందిస్తున్నాం. దీనిలో కచ్చితమైన రాబడి అందుతుంది. పైగా ప్రభుత్వ భరోసా కూడా ఉంటుంది. అదే పోస్ట్ ఆఫీసులో అందుబాటులో ఉంటుంది. ఆ పథకం పేరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఇది ప్రభుత్వం హామీనిచ్చే పథకం. ఇందులో దీర్ఘకాలంలో మంచి రాబడులు అందుతాయి. ఎక్కువ కాలం పెట్టుబడులు చేయాల్సి ఉంటుంది. దీనిలో నెలకు మీరు రూ. 1000 పెట్టుబడి పెడుతూ ఉంటే మెచ్యూరిటీ సమయానికి రూ. 8లక్షల కంటే ఎక్కువ సంపాదించుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. 15ఏళ్లకు మెచ్యూరిటీ.. పథకం 15 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. మీరు దీని నుంచి మరింత ప్రయోజనం పొందాలనుకుంటే, మీ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. పీపీఎఫ్‌లో ఏటా రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రస్తుతం దానిపై 7.1 శాతం వడ్డీ ఇస్తోంది. ఈఈఈ కేటగిరీకి



చెందిన ఈ పథకంలో, వడ్డీని కూడా మూడు మార్గాల్లో ఆదా చేసుకోవచ్చు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఏదైనా పోస్టాఫీసు లేదా ప్రభుత్వ బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. మీరు ఈ పథకంలో నెలకు కేవలం రూ. 1,000 పెట్టుబడి పెడితే, మీరు కొన్ని సంవత్సరాలలో రూ. 8 లక్షల కంటే ఎక్కువ జోడించవచ్చు. 8 లక్షలకు పైగా ఎలా.. ఈ పథకంలో ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, ఏడాదికి రూ.12,000 ఇన్వెస్ట్ చేస్తారు. స్కీమ్ 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. అయితే మీరు దీన్ని ఒక్కొక్కటి 5 సంవత్సరాల బ్లాక్‌లలో రెండుసార్లు పొడిగించాలి. 25 సంవత్సరాల పాటు నిరంతరంగా పెట్టుబడిని కొనసాగించాలి. 25 ఏళ్ల పాటు ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.3,00,000 ఇన్వెస్ట్ చేస్తారు. కానీ 7.1 శాతం వడ్డీ ప్రకారం, మీరు వడ్డీ నుంచి రూ. 5,24,641 మాత్రమే తీసుకుంటారు. మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 8,24,641 అవుతుంది. మూడు మార్గాల్లో పన్ను ఆదా.. పీపీఎఫ్ అనేది ఈఈఈ కేటగిరీ పథకం, కాబట్టి మీరు ఈ పథకంలో 3 రకాలుగా పన్ను మినహాయింపు పొందుతారు. ఈఈఈ అంటే మినహాయింపు మినహాయింపు మినహాయింపు. ఈ కేటగిరీలోకి వచ్చే పథకాలలో, ఏటా డిపాజిట్ చేసిన మొత్తంపై పన్ను ఉండదు, ఇది కాకుండా, పథకంలో ప్రతి సంవత్సరం సంపాదించిన వడ్డీకి పన్ను విధించరు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం కూడా పన్ను రహితం అంటే పెట్టుబడి, వడ్డీ, రాబడి మూడింటిలోనూ పన్ను ఆదా అవుతుంది. పొడిగింపు నియయం ఇలా.. పీపీఎఫ్ ఖాతా పొడిగింపు 5 సంవత్సరాల బ్లాక్‌లలో జరుగుతుంది. పీపీఎఫ్ పొడిగింపు విషయంలో, పెట్టుబడిదారుడికి రెండు రకాల ఎంపికలు ఉన్నాయి. మొదటిది, కంట్రీబ్యూషన్ కడుతూనే ఖాతా పొడిగింపు. రెండవది, పెట్టుబడి లేకుండా ఖాతా పొడిగింపు. మీరు కంట్రీబ్యూషన్ కడుతూనే పొడిగింపు పొందాలనుకుంటే మీరు ఖాతా ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు దరఖాస్తును సమర్పించాలి. మెచ్యూరిటీ తేదీ నుంచి 1 సంవత్సరం పూర్తికాకముందే మీరు ఈ దరఖాస్తును అందించాల్సి ఉంటుంది.

# కొత్త స్విఫ్ట్‌కు మార్కెట్లో తీవ్ర పోటీ.. ఆ మూడింటిలో ఏది బెస్ట్..

మారుతి సుజుకీ నుంచి 2024 మోడల్ స్విఫ్ట్ మన దేశంలో లాంచ్ అయ్యింది. ఇది ఇక్కడ లాంచ్ అయిన నాలుగో జనరేషన్ స్విఫ్ట్. మొదటి తరం 2005లో, రెండవ తరం 2011లో, మూడవ తరం 2018లో ప్రారంభమైంది. ఇప్పుడు నాల్గో తరం స్విఫ్ట్ భారతీయ మార్కెట్లో అధికారికంగా ప్రారంభమైంది. ఈ కారు హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, సిట్రోయిన్ సీ3, బాలెనో వంటి దాని కార్లతో బ్రాండ్లతో పోటీ పడనుంది. ఈ నేపథ్యంలో అసలు కొత్త వేరియంట్ స్విఫ్ట్ పూర్తి వివరాలతో పాటు మార్కెట్లో ఇతర పోటీదారులతో పోల్చితే దీని పరిస్థి ఏమిటి? ధర, స్పెసిఫికేషన్లు, ఫీచర్ల వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మారుతి సుజుకీ స్విఫ్ట్ ధర.. 2024 మారుతీ సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 నుంచి 9.64 లక్షల ఎక్స్-షోరూమ్ ధరల శ్రేణిలో ఉంటుంది. స్విఫ్ట్ దాని ధరలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తోంది. ప్రస్తుం ఇదే బ్రాండ్ అయితన బాలెనో రేంజ్‌లో దీని ధర ఉంది. బాలెనో ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.66 నుంచి 9.88 లక్షల వరకు ఉంది. బాలెనో పరిమాణంలో చాలా పెద్దది, స్విఫ్ట్ తో పోల్చితే ఎక్కువ ప్రీమియం లుక్ లో కనిపిస్తుంది. 2024 మారుతి సుజుకి స్విఫ్ట్.. 2024 స్విఫ్ట్ 3860 ఎంఎం పొడవు, 1735 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 265 ఎల్ బూట్ స్పేస్, 245ఎంఎ వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 80.46 బీహెచ్పీ, 111.7 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే కొత్త 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఇది ఎంటీ వెర్షన్ కు 24.8 కేఎంపీఎల్, ఏఎంటీ వెర్షన్ కు 25.75 కేఎంపీఎల్ మైలేజీని అందిస్తుంది. భద్రత పరంగా ఇది 6-ఎయిర్ బ్యాగ్ లను కలిగి ఉంటుంది. అలాగే స్టాండర్డ్, ఈఎస్సీ, హిల్ హెల్డ్ అసిస్ట్, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక వైపు పార్కింగ్ సెన్సార్లు, పార్కింగ్ కెమెరా, ఐసో ఫిక్స్ పాయింట్లతో అమర్చబడి ఉంటుంది. దీని ఫీచర్ లిప్స్ ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్ స్టాండర్డ్, 6-స్పీకర్ ఆర్కమిస్ సౌండ్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్ అసిస్టెంట్, 9 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఛార్జర్, స్టప్ పార్క్/స్టాప్ బటన్, క్రూయిజ్ కంట్రోల్ రియర్ వైపర్ అండ్ వాషర్, ఆటో హెడ్ ల్యాంప్లు, యూఎస్బీ ఏబీసీ బోర్డు, కనెక్ట్ చేసిన కార్ టెక్నాలజీ అందుబాటులో ఉంటుంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్.. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ను రూ. 5.92 నుంచి రూ. 8.66 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో అందిస్తుంది. ఇది 3815 ఎంఎం వెడల్పు, 1680 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 260 ఎల్ బూట్ స్పేస్, 2450 ఎంఎం వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 81.86 బీహెచ్పీ, 113.8 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ తో అందించబడుతుంది. ఆఫర్లో ఉన్న ట్రాన్స్ మిషన్ ఎంపికలలో 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ఉన్నాయి. ఈ కారు పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో అందుతుంది. భద్రత పరంగా హ్యుందాయ్ గ్రాండ్ 110 నియోస్ 6-ఎయిర్ బ్యాగ్ లతో వస్తుంది. స్టాండర్డ్, ఈఎస్సీ, వీఎస్ఎం, హెచ్ఏసీ, ఏబీఎస్ తో కూడిన ఈ8డీ, టీపీఎంఎస్, ఐసోఫిక్స్ పాయింట్లు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఫాలో మీ హెరీమ్ హెడ్ ల్యాంప్, 3- పాయింట్ సీట్ బెల్ట్ ను కలిగి ఉంటుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్, హెడ్ ల్యాంప్, షార్ఫోన్ యాంటెన్నా.. 3.5 అంగుళాల ఎంఐడీ, 8 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, యపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్



రికగ్నిషన్, యూఎస్బీ పోర్టు, వైర్ లెస్ ఛార్జర్, పుష్ స్టార్ట్/ఫ్లాప్ బటన్, ఈపీఎస్, ఆటోమేటిక్ హెర్ల్యాంప్లు, వెనుక వైపర్, వాషర్ వంటివి ఉన్నాయి. సిట్రోయెన్ సీ3.. మరోవైపు సిట్రోయెన్ సీ3 హ్యాచ్ బ్యాక్ రూ. 6.16 నుంచి 9.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో లభిస్తుంది. దీని పొడవు 3981 ఎంఎం, వెడల్పు 1733 ఎంఎం, ఎత్తు 1586 ఎంఎం, 315 ఎల్ బూట్ స్పేస్, వీల్ బేస్ వీల్బేస్ 2540 ఎంఎం ఉంటుంది. దీనికి 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది. సిట్రోయిన్ సీ3 రెండు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 80.87 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ 108.50 బీహెచ్పీ, 190ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీతో.. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 6-స్పీడ్ ఎంటో వస్తుంది. ఈ రెండు ఇంజిన్ ఎంపికలు 5-స్పీడ్ ఎంటీతో అందుబాటులో ఉన్నాయి. ఈ రెండూ మోడళ్లు 19.3 కిలోమీటర్ల మైలేజీని అందిస్తాయి. భద్రత పరంగా డ్యూయల్-ఎయిర్ బ్యాగ్ లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఈఎస్పీ, హిల్ హెరీల్డ్, టీపీఎంఎస్, కలిగి ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఎల్ఈడీ డీఆర్ ఎల్, ఫ్రంట్ అండ్ రియర్ స్కిడ్ ప్లేట్లు, 10.24-అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటివి ఉంటాయి. ఏది బెస్ట్? అన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, సిట్రోయన్ సీ3 పరిమాణం, బూట్ స్పేస్ పరంగా ఈ మూడింటిలో అతిపెద్దది. ఇది అధిక గ్రౌండ్ క్లియరెన్స్ను కూడా అందిస్తుంది. సీ3 బహుళ ఇంజిన్ ఎంపికలను కూడా అందిస్తుంది. ఇది చాలా శక్తివంతమైనది. అయితే ఇది దాని పోటీదారుల వలె ప్రామాణికంగా 6 ఎయిర్ బ్యాగ్ లను కలిగి లేదు. అయితే ఇది ఫీచర్ల పరంగా ఇతర పోటీ దారులతో సమానంగా ఉంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ మార్కెట్లో 4- సిలిండర్ పెట్రోల్ ఇంజన్ కోసం వెతుకుతున్న వారికి ఇది బెస్ట్. అయితే స్విఫ్ట్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది ఎంటీ, ఏఎంటీ రెండు వెర్షన్లలో కూడా చాలా సమర్థవంతంగా పని చేస్తుంది కాబట్టి మీరు పవర్, ఎకానమీ మిశ్రమం కోసం చూస్తున్నట్లయితే, 2024 స్విఫ్ట్ బెస్ట్ ఆప్షన్.

## బడ్జెట్ కార్ల రంగంలో విప్లవం.. భారత్‌లో నయా కారు రిలీజ్ చేస్తున్న టాటా



టాటా మోటార్స్ భారతీయ మార్కెట్లో ఆల్ట్రోజ్ రేసర్‌ను విడుదల చేయడానికి వేదికను సిద్ధం చేస్తోంది. అయితే ఈ వార్తను ఆ కంపెనీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ ప్రెజెంటేషన్‌కు సంబంధించిన లీకైన చిత్రం ప్రకారం భారతీయ వాహన తయారీదారు జూన్ ప్రారంభంలో కొత్త కారును విడుదల చేయనున్నారని తెలుస్తుంది. ఈ కారు ఇండియన్ మార్కెట్లో విక్రయిస్తున్న ఆల్ట్రోజ్ హ్యాచ్‌బ్యాక్‌కు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ అని గమనించాలి. బ్రాండ్ ఈ కారును రెండుసార్లు ప్రదర్శించింది. ఆటో ఎక్స్పో 2023లో ఒకసారి, ఈ సంవత్సరం భారత్ మొబిలిటీ షోలో కూడా ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో టాటా ఆల్ట్రోచ్ న్యూ వేరియంట్ గురించి వివరాలను తెలుసుకుందాం. టాటా ఆల్ట్రోజ్ రేసర్ డ్యూయల్-టోన్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఈ కారు బోనెట్, కారు పైకప్పు మధ్యలో రెండు చారలు ఉంటాయి. దాని ప్రత్యేక గుర్తింపులో భాగంగా కారు గ్రిల్, కొత్త అల్లాయ్ వీల్స్ కోసం కొత్త డిజైన్తో ఫెండర్లపై 'రేసర్' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ కారు లెథరెట్ అప్హోలరీని పొందుతుంది. ఇది డ్యాష్ బోర్డ్లో కాంట్రాస్ట్ స్టిచింగ్, కలర్ యాక్సెంట్ ద్వారా ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ అంశాలన్నీ కారుకు సంబంధించిన స్పోర్టీ అనుభూతిని జోడించడానికి ఉపయోగించబడ్డాయి. సాంకేతికత వైపు హ్యాచ్బ్యాక్లో 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్ప్లే, ఈఎస్సీ ప్రామాణిక ఫీచర్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తుంది. 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్-అసిస్టెడ్ సన్రూఫ్ ఉంటాయి. ఈ కారులో ఆరు ఎయిర్ బ్యాగ్లు ఉంటాయి. భవిష్యత్ లో బ్రాండ్ ఈ ఫీచర్లను సాధారణ వేరియంట్లకు ఫార్వార్డ్ చేసే అవకాశం ఉంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్లో 1.2 లీటర్ మూడు సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. దీనిని బ్రాండ్ నెక్సాన్లో ఉపయోగిస్తుంది. ఈ పవర్ యూనిట్ దాని పనితీరులో గరిష్టంగా 120 హెచ్‌పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇండియన్ మార్కెట్లో విక్రయించే ఆల్ట్రోజ్ ఐటర్బో కంటే 10 హెచ్‌పీ, 30 ఎన్ఎమ్ ఎక్కువ. ఈ కారుకు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ చక్రాలకు శక్తిని బదిలీ చేయడానికి 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను ఉపయోగిస్తుంది.

## బంగారం కొనే వారికి అలెర్ట్.. ఆ పథకాల్లో పెట్టుబడితో బంగారం కంటే మరిన్ని లాభాలు



భారతదేశంలో బంగారం కొనుగోలు అనేది తారాస్థాయిలో ఉంది. ముఖ్యంగా భారతదేశంలో బంగారంలో పెట్టుబడి అనేది కేవలం మహిళలు ధరించేలా నగల రూపంలోనే చేస్తారు. పెట్టుబడి అంశంలో చాలా మంది పెట్టుబడికి దూరంగా ఉంటారు. ఇప్పటికే అక్షయ తృతీయ వెళ్లి ఐదు రోజులైనా బంగారం షాపుల దగ్గర సందడి కనిపిస్తుంది. అయితే పెట్టుబడి అంశానికి వచ్చేసరికి బంగారం కంటే అధిక రాబడినిచ్చే చాలా పథకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్నమెంట్ గోల్డ్ కొనేవారు తరుగు, మజూరీ విషయంలో చాలా నష్టపోతున్నారు. కాబట్టి బంగారంపై పెట్టుబడి పెట్టే వారికి అందుబాటులో ఉన్న టాప్ పెట్టుబడి పథకాల గురించి వివరాలను తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం విపరీతమైన పెరుగుదలతో పాటు రూపాంతరాన్ని చూసింది. ఇప్పుడు దాని సృష్టి, భద్రత తప్ప మరేమీ కోరుకోని వారు చాలా లాభదాయకమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల్లో మూలధనం లేదా విలువ పెరుగుదల కచ్చితంగా ముఖ్యమైంది. ప్రాపర్టీ డెవలప్‌మెంట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు సహజంగా జరిగే కారణంగా ఆస్తి విలువల ప్రశంస దాదాపు ఎల్లప్పుడూ పెద్ద నగరాలతో ముడిపడి ఉంటుంది. పెట్టుబడిదారులు పెట్టుబడిపై సానుకూల రాబడిని ఆశించవచ్చు. అద్దె ఆస్తిలో పెట్టుబడి నిస్సందేహంగా ఒక సాధారణ ఆదాయ వనరు కోరుకునే వ్యక్తుల కోసం అద్దె ఆస్తి పెట్టుబడి అత్యంత లాభదాయకమైన అంశం. అయినప్పటికీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇది సరైన నిర్ణయం అయితే మాత్రమే అవుతుంది. మీరు స్థలం, ఆస్తి ధరలు, డెవలపర్ విశ్వసనీయత, దీర్ఘకాలిక రాబడి సంభావ్యత వంటి అన్ని శ్రద్ధలను పూర్తి చేశారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి భారతదేశంలో పెట్టుబడిదారులకు బంగారం చాలా ఇష్టమైంది. ఇది డైవర్సిఫికేషన్ అవసరమని సూచిస్తుంది. అంతేకాకుండా రిస్క్ అంశాలను తెలుసుకోవడం, పరిగణనలోకి తీసుకోవడం తగిన పెట్టుబడి ఎంపికలు ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ ప్రత్యామ్నాయంగా మీరు మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలనుకోవచ్చు. ఇది మీ కోసం మీ పెట్టుబడులను నిర్వహించే, మీకు అవసరమైన వైవిధ్యతను అందించే నిపుణుల నైపుణ్యాన్ని పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. విభిన్న మ్యూచువల్ ఫండ్ పథకాలతో మదుపరులు వీటిని ఎంచుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్, ఆశించిన రాబడి రేటుకు అనుగుణంగా సరిపోతాయి. ఫిక్స్డ్ డిపాజిట్లు మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వారు బాండ్లు, ఫిక్స్డ్ డిపాజిట్లు వంటి రుణ సాధనాలలో అధిక స్థిర రాబడిని ఇష్టపడతారు. ఈక్విటీ పెట్టుబడుల కంటే తక్కువ రిస్క్ స్థాయిలు ఉంటాయి.

# వ్యాపారం

### కారు లోన్ రీపేమెంట్ విషయంలో ఇబ్బందిపడుతున్నారా?

## ఈ టిప్స్ పాటిస్తే ఈజీ రీపేమెంట్




కారును కొనుగోలు చేయడం అనేది చాలా మంది జీవితాల్లో ఓ మైలురాయిగా ఉంటుంది. తరచుగా కారు రుణాల ద్వారా సులభతరం చేస్తారు. కారు రుణం తీసుకోవడం సర్వసాధారణమైనప్పటికీ రుణగ్రహీతలు తమ కారు లోన్‌లను ముందుగా చెల్లించడం వల్ల వడ్డీ ఖర్చులను ఆదా చేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను త్వరగా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా పరిగణించాలి. ప్రీపేమెంట్ విషయానికి వస్తే చాలా మంది తరచుగా గృహ రుణాల గురించి ఆలోచిస్తారు. కానీ కారు రుణాలు కూడా ముందస్తుగా చెల్లించి మీ మొత్తం ఆర్థికంగా మీరు స్థిరంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారు రుణాలను పొందే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లోన్ రీపేమెంట్ ఈజీ అవుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కారు రుణాలను ముందస్తుగా చెల్లించడానికి అవసరమైన చిట్కాలను ఓ సారి తెలుసుకుందాం. ముందస్తు చెల్లింపు నిబంధనలు ఏదైనా ముందస్తు చెల్లింపు చేయడానికి ముందు ప్రీపేమెంట్ నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవడానికి మీ కారు రుణ ఒప్పందాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. కొంతమంది రుణదాతలు ప్రీపేమెంట్ పెనాల్టీలు లేదా ఛార్జీలను విధిస్తారు. ప్రత్యేకించి మీరు లోన్ పదవీకాలం ప్రారంభంలో గణనీయమైన మొత్తాన్ని ముందుగా చెల్లిస్తే ఈ చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఈ నిబంధనలను తెలుసుకోవడం వల్ల మీరు ముందస్తు చెల్లింపు వ్యూహాల ఖర్చు ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఆర్థిక పరిస్థితి మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ద్వారా ప్రీపేమెంట్ కోసం మీకు మిగులు నిధులు అందుబాటులో ఉన్నాయో? లేదో? నిర్ణయించుకోవాలి. కార్ లోన్ ప్రీపేమెంట్ కోసం నిధులను కేటాయించే ముందు అత్యవసర పొదుపులు, ఇతర బకాయిలు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు వంటి అంశాలను పరిగణించాలి. ముందస్తు చెల్లింపు మీ మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయదని నిర్ధారించుకోవాలి. విండ్ ఫాల్స్ ఉపయోగం బోనస్‌లు, పన్ను రీఫండ్స్ లేదా వారసత్వాలు వంటి విండ్‌ఫాల్‌లను స్వీకరిస్తే కారు లోన్ ప్రీపేమెంట్ కోసం కొంత భాగాన్ని కేటాయించవచ్చు. ఊహించని నిధులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం వల్ల మీ లోన్ అసలు, మొత్తం వడ్డీ భారాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి ర్యలు రుణాన్ని వేగంగా చెల్లించడంలో మీకు సహాయపడుతుంది. పాక్షిక ముందస్తు చెల్లింపులు మీ రుణాన్ని పూర్తిగా చెల్లించడం ఎల్లప్పుడూ అవసరం లేదు. మీరు పార్ట్ పేమెంట్ కూడా చేయవచ్చు. తద్వారా పెద్ద రుణ మొత్తాల నుంచి మిమ్మల్ని మీరు విడిపించుకోవచ్చు. పొదుపు వర్సెస్ పెట్టుబడి రాబడి ముందస్తు చెల్లింపుపై నిర్ణయం తీసుకునే ముందు ముందస్తు రుణం మూసివేత నుండి సంభావ్య వడ్డీ పొదుపులను అదే మొత్తాన్ని వేరే చోట పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంపాదించగల రాబడితో సరిపోల్చండి. రిస్క్, రాబడి, లిక్విడిటీ ఆధారంగా పెట్టుబడి ఎంపికలను మూల్యాంకనం చేసి మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. రుణదాతతో చర్చలు జరపండి ముందస్తు చెల్లింపు ఎంపికలు, ఏవైనా అనుబంధ ఛార్జీల గురించి చర్చించడానికి మీ రుణదాతతో పరస్పర చర్చలు కొనసాగించడం ఉత్తమం. కొన్ని సందర్భాల్లో, రుణదాతలు ముందస్తు చెల్లింపు ఛార్జీలపై మినహాయింపులు లేదా తగ్గింపులను అందించవచ్చు. ప్రత్యేకించి దీర్ఘకాలిక కస్టమర్‌లు లేదా మంచి రీపేమెంట్ ట్రాక్ రికార్డ్‌లు ఉన్నవారికి ఈ చర్యలు దోహదం చేస్తాయి. చర్చలు మొత్తం ముందస్తు చెల్లింపు ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి.

## పెన్షనర్లకు కేంద్రం గుడ్ న్యూస్.. సమస్యలన్నింటికీ ఒకేచోట పరిష్కారం..



అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత మనిషికి అన్ని అంశాల్లోనూ మేలు చేస్తోంది. అన్ని రంగాల్లోనూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలోకి రావడంతో వినియోగదారులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు పెన్షనర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ ను ప్రారంభించింది. పెన్షనర్ల అన్ని అవసరాలు, సమస్యలు ఒక్క చోటే పరిష్కారం లభించనుంది. ఇంతకీ ఏంటీ ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్? దీనిలో ఏముంటుంది? దీనితో పెన్షనర్లకు ఒరిగే ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం రండి.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అంటే.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అనేది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్. పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేయడమే ఈ పోర్టల్ లక్ష్యం అని పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డీఓపీపీడబ్ల్యూ) వెల్లడించింది. ఇది పింఛనుదారులకు వివిధ పెన్షన్- సంబంధిత సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ ను అందిస్తుంది. పోర్టల్ ఎలా పనిచేస్తుందంటే.. ఐదు బ్యాంకుల పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను ఒకే విండోలో ఏకీకృతం చేయడం ద్వారా, పోర్టల్ పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ నిర్వహణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ పోర్టల్ ముఖ్య ఫీచర్లను పరిశీలిస్తే.. ఈ పోర్టల్ వల్ల పదవీ విరమణ పొందినవారు తమ నెలవారీ పెన్షన్ స్లిప్పులను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయడానికి, లైఫ్ సర్టిఫికెట్ల స్థితిని తనిఖీ చేయడానికి, ఫారమ్ 16 ను సమర్పించడానికి, చెల్లించిన బకాయిల స్టేట్ మెంట్ లను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన బ్యాంకులతో ఇంటిగ్రేషన్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకుల నుంచి పెన్షన్ పోర్టల్ ను భవిష్య పోర్టల్ తో అనుసంధానించారు. దీని వల్ల పెన్షనర్లకు అదనపు మరింత అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. భవిష్య ప్లాట్ఫారమ్ మేలు..భవిష్య ప్లాట్ఫారమ్ అనేది ఈ పెన్షనర్ల ఇంటిగ్రేటెడ్ పోర్టల్లో అంతర్భాగం. ఇది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు విధానాల ఎండ్-టు-ఎండ్ డిజిటలైజేషన్‌ను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్ఫారమ్ పదవీ విరమణ చేసిన వారి పనిని సులభతరం చేసే అనేక లక్షణాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్ ఫార్మాట్లో పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ) జారీకి పెన్షన్ ఫారమ్లను ఆన్లైన్లో సమర్పించడాన్ని కలిగి ఉన్న పారదర్శక పెన్షన్ మంజూరు ప్రక్రియ కోసం ప్లాట్ఫారమ్ రూపొందించబడింది. దీని వల్ల పదవీ విరమణ పొందిన వారికి ఎస్ఎంఎస్ లేదా ఈ-మెయిల్ ద్వారా వారిపెన్షన్ మంజూరు పురోగతిపై సకాలంలో నవీకరణలు అందుతాయి. ఈ పోర్టల్లో సీపీఈఎన్జీఆరం ఏఎంఎస్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెన్షనర్ల సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ.

# చందన

# నృత్య తపస్వి



ఆమె ప్రయాణం నాట్యం. ఆమె ప్రయత్నం నాట్యకళకు జీవం పోయడం. నాలుగేళ్ల వయసు నుంచి కూచిపూడిని జీవనాడిగా చేసుకుని., 69 ఏళ్ల వయసులోనూ కళను వీడలేదు హైదరాబాద్ వాసి మద్దాలి ఉషాగాయత్రి. సుదీర్ఘ నృత్య ప్రయాణంలో భారత్‌తోపాటు దేశ విదేశాల్లో ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.వందల మంది ఔత్సాహికులు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా 200కు పైగా నృత్యాంశాలకు సోలోగా కొరియోగ్రఫీ చేశారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలికి బ్యాలే చేసి, కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును అందుకున్న డా. ఉషా గాయత్రి నృత్య ప్రయాణం తెలుసుకుంటే ఈ కళాసేవ ఒక తపస్సులా అనిపించకమానదు. "కూచిపూడి నృత్యానికి సంబంధించిన సాహిత్యం, రచనలు చాలా తక్కువగా ఉన్నాయి. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పుస్తకాలుగా తీసుకురావాలనేది నా చిరకాల స్వప్నం. దానిని నిజం చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను" అని తనను తాను పరిచయం చేసుకున్న తపస్వి ఉషాగాయత్రి తన నృత్య జీవన గమ్యాన్ని ఇలా మనముందుంచారు. "నాలుగేళ్ల వయసులో ఉదయ్ శంకర్ శిష్యుడైన దయాల్ శరణ్ వద్ద నాట్యాభ్యాసం మొదలుపెట్టాను. ఇక్కడే కథక్, ఒడిస్సీ, సంగీతం కూడా నేర్చుకున్నాను. ఆ తర్వాత ప్రఖ్యాత గురువు వేదాంతం జగన్నాథ శర్మ వద్ద కూచిపూడి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మభూషణ్ డా.వెంపటి చినసత్యం, వేదాంతం ప్రహ్లాద శర్మ వద్ద యక్షగానాలు, ప్రఖ్యాత కళాక్షేత్ర గురువు కమలారాణి వద్ద నట్టువాంగం, పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ వద్ద పదములు నేర్చుకున్నాను. 1988లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ. పూర్తయ్యింది. అంతేకాకుండా 'తెలుగు సాహిత్యంలో సత్యభామ పాత్ర వృద్ధి, వికాసం, నాట్యంలో అవతరణ' అనే అంశం మీద పరిశోధన చేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పొందాను. రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలోని నృత్య విభాగంలోనూ పనిచేశాను. ఆ తర్వాత దాదాపు పాతిక సంవత్సరాలు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేశాను. నాట్యానికే అంకితం అవ్వాలనే తపనతో ఉద్యోగానికి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నాను. 'నృత్యకిన్నెర' పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ ఆధ్వర్యంలో వందల మందికి శిక్షణనిస్తూ వచ్చాను. ఇందులో 50 మంది శిష్యులు నృత్యంలో డిప్లొమా సర్టిఫికెట్లు పొందారు. 10 మంది చిన్నారులు భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీసీఆర్‌టీ స్కాలర్‌షిప్ పొందారు. నా శిష్యులు దేశవిదేశాల్లో స్థిరపడటమే కాకుండా నృత్యంలో పీహెచ్‌డీ, ఎం.ఏ. పట్టాలు పొంది గురువులు, నర్తకులుగా అభివృద్ధి చెందారని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. పాదం కదపని వేదిక లేదు సంగీత నాటక అకాడమీ, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, టీటీడీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో ఎన్నో వందల ప్రదర్శనలు. దేశంలోని న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనే కాకుండా విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చాను. భారత స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో 1997లో మారిషస్‌లో ఇచ్చిన ప్రదర్శనకుగాను ఆనాటి ప్రెసిడెంట్ సత్కరించడం ఒక గొప్ప జ్ఞాపకం. ప్రదర్శనల కోసం శిష్యులతోపాటు యూకే, యూరోప్‌లలో పర్యటించాను.

ఎంతో ప్రోత్సాహం..

ఈ నృత్య ప్రయాణంలో నా జీవిత భాగస్వామి మద్దాళి రఘురామ్ ప్రోత్సాహం ఎనలేనిది. ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. వాటిలో .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2001లో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ అవార్డు 'హంస పురస్కారాన్ని', 2004లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం, యూరప్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ నర్తకిగా, న్యూయార్క్‌లో ఉత్తమ నాట్యగురువుగా, సిలికాన్ ఆంధ్ర అంతర్జాతీయ కూచిపూడి కన్వెన్షన్ లో ఆనాటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, మారిషస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నృత్యరత్న బిరుదుతోపాటు, ఉత్తమ నర్తకి-నాట్యగురు అవార్డులను పొందాను. 1984లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (న్యూ ఢిల్లీ) ఆధ్వర్యంలో ఉత్తమ కళాకారిణిగానూ, భారత్‌తో పాటు విదేశాల్లో నిర్వహించిన పలు అంతర్జాతీయ కూచిపూడి నృత్యోత్సవాలకు న్యాయనిర్ణేతగా సేవలందించాను. ఈ నెల 6న రాష్ట్రపతి చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక పురస్కారాన్ని వీల్‌చెయిర్‌లో ఉండే అందుకున్నా ను. నా శ్వాస ఉన్నంతవరకు కళాసేవలో తరించాలని, కళలో ఔత్సాహికులను నిష్ణాతులను చేయాలన్నదే నా తపన' అంటూ ఉషాగాయత్రి తన సుదీర్ఘ నృత్య ప్రయాణాన్ని ఎంతో ఆనందంగా మన ముందు ఆవిష్కరించారు.



# విజయ విభావరి

బెంగళూరుకు చెందిన విభా హరీష్‌ది చింతల్లేని కుటుంబం. 16 ఏండ్ల వయసులో ఆమెకు పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్) సమస్య ఉన్నట్టు గ్రహించారు. చాలా సామాన్యమైనదిగా కనిపించే ఈ హార్మోన్ సమస్య నిజానికి ఎంతో చిరాకు కలిగిస్తుంది. రుతుక్రమంలో మార్పుల నుంచి, సంతానలేమి వరకు ఎన్నో ఇబ్బందులకు దారితీస్తుంది. విభా తల్లి ఒక వైద్యురాలు కావడంతో, ఈ సమస్యకు శాశ్వతమైన చికిత్స ఉండదనీ.. ఆహారపు అలవాట్ల ద్వారా చాలావరకు అదుపులో ఉంచుకోవచ్చనీ గ్రహించారు. ఆ దిశగా అధ్యయనం చేస్తూ అసలు సమతుల ఆహారాన్ని తనే ఎందుకు మార్కెట్ చేయకూడదని అనుకున్నారు. అలా మొదలైందే కాస్మిక్స్. హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్ నుంచి జుత్తు రాలడం వరకు చాలా సమస్యలను నియంత్రించే దిశగా పోషకాహారాన్ని అందిస్తున్నారు ఆమె. అనతి కాలంలోనే కాస్మిక్స్ వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. విభా తన వ్యాపార దక్షతతో పెట్టుబడుల రియాలిటీ షో%శా% షార్క్ ట్యాంక్ న్యాయనిర్ణేతల మనసును కూడా గెలుచుకుంది. కోటి రూపాయల పెట్టుబడిని అందుకుంది. దక్షిణాది నుంచి ముంబయికి చేరుకుని, అక్కడివారిని ఒప్పించడం కష్టమైనా అసాధ్యంగా తోచలేదు అంటారు విభా. ప్రతిభకు ప్రాంతీయ పరిమితులు ఉండవు కదా!

# సంతోషానికి ఆహారానికి లింక్




## మీరెప్పుడూ సంతోషంగా ఉండాలంటే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!!

జీవితంలో ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలని కోరుకుంటాడు. అయితే ప్రస్తుత మానవుల జీవనశైలి పని విధానం వారిని సంతోషంగా ఉండనివ్వటం లేదు. విపరీతమైన పని ఒత్తిడి వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. మనం సంతోషంగా ఉండడం లేదా విషాదంగా ఉండడం అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ల మీద ఆధారపడి ఉంటుంది. సంతోషానికి ఆహారానికి లింక్ ఉంటుంది. మనకు సంతోషాన్ని కలిగించే హార్మోన్లు కొన్ని రకాల ఆహారపదార్థాలను తిన్నప్పుడు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని చెబుతున్నారు. సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచే కొన్ని రకాల ఆహార పదార్థాలు సంతోషానికి కారణమవుతాయని, వాటిని మనం ఆహారంలో తీసుకోవడం వల్ల మనం సంతోషంగా జీవించగలుగుతాం అని చెబుతున్నారు. పిఠాపురంను చుట్టుముట్టిన జగన్ సైన్యం ఇక అటువంటి ఆహారాలలో ముఖ్యమైనది బచ్చలి కూర. ప్రతిరోజు మీ ఆహారంలో బచ్చలి కూరను తీసుకుంటే సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచడంలో, మిమ్మల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల కూడా ఒత్తిడి, ఆందోళన క్రమంగా తగ్గుతుంది. ఇది మన శరీరంలోని సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని గణనీయంగా పెంచుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే సాల్మన్ ఫిష్ కూడా మన సంతోషాన్ని పెంచే హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది మెదడు పనితీరును పెంచడంతోపాటు, మానసిక స్థితిని మెరుగుపరిచి మనం సంతోషంగా ఉండేలా చేస్తుంది.బ్లూ బెర్రీస్ తీసుకోవడం వల్ల కూడా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు. ఇక అదే విధంగా అవకాడో ను మూడు బూస్టింగ్ ఫుడ్ అంటారు. విటమిన్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉండే అవకాడో మన శరీరంలో సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి సంతోషంగా ఉండాలి అనుకునేవారు ఈ ఆహారాలను తినడం అసలు మర్చిపోవద్దు.

## వివో మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3 5జీ ఫోన్‌ను గురువారం భారత్ మార్కెట్లో ఆవిస్కరించింది. గతేడాది ఏప్రిల్ లో ఆవిష్కరించిన వివో టీ2 5జీ ఫోన్ కొనసాగింపుగా మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ (%ఎఱఆజశీ ు3 5+%) ఫోన్ ను ఆవిష్కరించింది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, అమోలెడ్ డిస్ ప్లే, డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటాయి. రెండు ర్యామ్ స్టోరేజీ వేరియంట్లు, రెండు రంగుల్లో వివో టీ3 5జీ ఫోన్ లభిస్తుంది. ఈ నెలాఖరు నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో టీ3 5జీ ఫోన్ రెండు రంగులు కాస్మిక్ బ్లూ, క్రిస్టల్ ఫ్లేక్ కలర్స్‌లో లభిస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999లకు లభిస్తుంది.

# మీలో ఈ లక్షణాలుంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి..



## వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోండి..

వృద్ధాప్యానికి చేరువవుతున్నా కొద్ది కొందరిలో థైరాయిడ్ హార్మోన్ మోతాదుల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లెవల్స్ తగ్గడమే ఎక్కువగా జరుగుతుంది. థైరాయిడ్ లెవల్స్ తగ్గడాన్నే హైపో థైరాయిడిజమ్ అంటారు. పరీక్షలు చేయించుకోకపోతే ఈ హైపో థైరాయిడిజమ్ ఉన్నట్టు కూడా తెలియదు. లక్షణాలు స్పష్టంగా లేకపోవటం, ఇతరత్రా జబ్బుల లక్షణాల మాదిరిగా కనిపించటమే అందుకు ప్రధాన కారణం. అయితే, థైరాయిడ్ హార్మోన్ తగినంతగా లేకపోతే అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. జ్ఞాపకశక్తి, విషయ గ్రహణ సామర్థ్యం కూడా తగ్గిపోవచ్చు. అధిక బరువు, మగత, పొడి చర్మం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని చాలావరకు వృద్ధాప్య సంబంధ మార్పులుగా భావిస్తుంటారు. కానీ వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వృద్ధాప్యంలో వచ్చే హైపో థైరాయిడిజం లక్షణాల గురించి అవగాహన పెంచుకుని, అనుమానం వస్తే తక్షణమే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

హైపోథైరాయిడిజం లక్షణాలు కొలెస్ట్రాల్ పెరగటం

చాలా సందర్భాల్లో వృద్ధుల్లో ఇదొక్కటే హైపో థైరాయిడిజమ్ లక్షణం కావొచ్చు. ఎందుకంటే థైరాయిడ్ హార్మోన్లు పడిపోయినప్పుడు శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దాంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి.

గుండె బలహీనం..

హైపో థైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె వైఫల్యానికి దారితీసేవే. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నిస్సత్తువ ఆవహిస్తుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.

మలబద్ధకం..

థైరాయిడ్ హార్మోన్లు తగ్గితే పేగుల కదలికలు నెమ్మదిస్తాయి. దాంతో తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. జీర్ణమైన ఆహారం విసర్జితమవడం కూడా ఆలస్యంగానే జరుగుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

ఒంట్లో నొప్పులు..

కొంతమందిలో ఒళ్లు నొప్పులు ఒక్కటే థైరాయిడ్ సమస్యకు సంకేతం కావొచ్చు. హైపో థైరాయిడిజమ్‌లో జీవక్రియల వేగం తగ్గుతుంది. దాంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్ల, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు తలెత్తుతుంటాయి.

మానసిక సమస్యలు..

తక్కువ వయసులో థైరాయిడ్ పనితీరు తగ్గిన వారిలో డిప్రెషన్ ఉండటం ఎక్కువగా చూస్తుంటాం. ఇది వృద్ధుల్లోనూ తక్కువేమీ కాదు. హైపో థైరాయిడిజం వృద్ధాప్యంలో కుంగుబాటుకు గురిచేస్తుంది.

మతిమరుపు..

ఏదీ ఎక్కువసేపు జ్ఞాపకం ఉండకపోవడం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపోవడం లాంటివి కూడా హైపో థైరాయిడిజమ్ లక్షణాలు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయ అవగాహనలో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి.

# చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి



## డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.

గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గూస్ బంప్స్: నిగనిగలాడుతున్న ఎర్రటి నాగుపామును చూసారా? వైరల్ అవుతున్న వీడియో..! గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.

# స్పెషల్ సీమ చింతకాయలు..

## ఎక్కడైనా కనిపిస్తే అసలు వదలకండి.. తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..





సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్-సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్- సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి. చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింతకాయలు మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింతకాయలో విటమిన్-ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. అలా బరువు తగ్గాలనుకునేవారికి సీమచింత మంచి ప్రత్యామ్నాయం. గర్భిణీలు, బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిదని చెబుతున్నారు. వగరుగా వుండే చీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదని చెబుతున్నారు.

## బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?



చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్‌ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.



## కొబ్బరి నీళ్లు ఏ టైమ్‌లో తాగాలి..?

## డాక్టర్లు ఏం చెబుతున్నారంటే





సమ్మర్ సీజన్‌లో ఇష్టమైన పండ్లు తింటే ఆ మజాయే వేరు. మామిడి పండ్లు, ముంజలను తినడానికి చాలామంది ఇష్టం చూపుతారు. అయితే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం కూడా. అందుకే బాడీని కూల్ చేసే వాటిని తీసుకోవాలి. అందులో మొదటిది కొబ్బరినీళ్లు. ఒక కొబ్బరి బోండం నీళ్లు తాగితే రోజంతా హుషారుగా ఉండవచ్చు. అదే సమయంలో బాడీని కూల్ చేస్తుంది కూడా. కొబ్బరి నీళ్లలో కాల్షియం, మాంగనీస్ లాంటివి ఉంటాయి. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అయితే చాలామంది సమయ పాలన లేకుండా కొబ్బరి నీళ్లు తాగుతుంటాయి. అయితే సమయంలో తాగడం అనేది కూడా తెలుసుకోవాలి. కొబ్బరినీళ్లు ఏ సమయంలో తాగాలి అనే ప్రశ్న చాలమంది ఉంది. కొంతమంది ఖాళీ కడుపుతో తీసుకుంటే.. మరికొందరు మధ్యాహ్నం తాగడం మంచిదని భావిస్తుంటారు. ఈ విషయమై జైపూర్‌కు చెందిన డైటీషియన్ మాట్లాడుతూ భోజనంతో లేదా తర్వాత అసలు తాగకూడు. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగాలి. అయితే, ఖాళీ కడుపుతో ఈ హెల్తీ డ్రింక్ తాగడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అంతేకాదు బరువును తగ్గిస్తుంది కూడా. కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరం అనేక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల నుండి రక్షించబడుతుంది. అయితే సమస్యలతో భాధపడేవారు నిపుణుల సలహా మేరకు మధ్యాహ్నం కూడా తాగవచ్చు. సమ్మర్ సీజన్ కాబట్టి కొబ్బరి నీరు తీసుకోవడం ముఖ్యం. కానీ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇది అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది కాబట్టి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. అలాంటివారు డాక్టర్ల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.

## ఆరోగ్యానికి మేలు చేసే సోంపు షర్బత్..

### శరీర ఉష్ణోగ్రతను ఐసులా కరిగించే సూపర్ డ్రింక్ మీ కోసం..





ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతోంది. ఏసీలు, కూలర్లు, శీతల పానీయాల వినియోగం పెరిగింది. ఐస్‌క్రీమ్‌ల నుండి స్మూతీస్ వరకు, లస్సీ నుండి ఇంట్లో తయారుచేసిన నిమ్మరసం, మజ్జిగ వరకు అందరూ ఆరోగ్యకరమైన, శరీరానికి చలువ చేసే ఆహారాన్ని కోరుకుంటున్నారు.. బాటిల్, రిఫ్రిజిరేటెడ్ పానీయాలు కెమికల్ ఆధారంగా తయారు చేస్తారు. కాబట్టి అవి వాటి ప్రత్యేక రుచిని కలిగి ఉంటాయి. కానీ, ఇంట్లో తయారుచేసిన జ్యూస్‌లు మరింత రుచిని కలిగి ఉంటాయి. అలాంటిదే వేసవిలో మనకు చలువు చేసే ఒక పానీయం ఉంది. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగల ఈ షర్బత్ ఎండవేడిమి, మంటను తగ్గించి మిమ్మల్నీ కూల్‌గా ఉంచుతుంది. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం. సాధారణంగా మనమందరం సోంపును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తాము. చాలా మంది దీనిని వివిధ డెజర్ట్‌లకు కూడా కలుపుతారు. సోంపు షర్బత్ అనేది ప్రజలందరికీ ఎంతగానో నచ్చే చల్లని జ్యూస్. ఇది సాధారణంగా పసుపు రంగులో ఉంటుంది. దాని ప్రత్యేకమైన రుచి, వాసనకు పేరుగాంచింది. ఇది వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శ్రమపడాల్సిన అవసరం కూడా ఉండదు. ఇది శరీరంలోని వేడి నుండి ఉపశమనాన్ని అందజేయడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సోంపు షర్బత్‌ను తయారు చేయడానికి ప్రధాన పదార్థాలు సోంపు గింజలు, నిమ్మకాయ రసం, చక్కెర, నీరు. ఇకపోతే, ముందుగా ఈ సోంపు ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలించినట్టయితే.. 1. జీర్ణక్రియలో.. ఇది జీర్ణక్రియను ప్రోత్సహించడానికి వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇవి మంచి జీర్ణక్రియకు సహాయపడతాయి. అందుకే మనం ఎప్పుడు హోటల్ కి డిన్నర్ కి వెళితే భోజనం అయ్యాక సోంపు అందిస్తారు. 2 . ఫ్రెషెన్స్ బ్రీత్ .. యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. దీని కారణంగా సోంపు నమలడం వల్ల శ్వాసను తాజాగా ఉంచుతుంది. ఇది లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించేందుకు సహాయపడుతుంది. 3. మలబద్ధకం కోసం ప్రయోజనకరమైన.. సోంపు తేలికపాటి భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది ప్రేగు కదలికను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయ పడుతుంది. 4. కడుపులో మంటను తగ్గిస్తుంది.. కడుపులో గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడే కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలోని కండరాలను సడలించడం, గ్యాస్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా ఉబ్బరం, కడుపులో అసౌకర్యాన్ని తగ్గించడంలో సోంపు బాగా సహాయపడుతుంది. 5. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. సోంపు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్తం చేయడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇది మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మీరు క్రమం తప్పకుండా సోంపును తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సోంపుతో షర్బత్ తయారీకి కావాల్సిన పదార్థాలు, ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. 2 టేబుల్ స్పూన్లు సోంపు 1/2 కప్పు చక్కెర మీరు కావాలంటే చక్కెరకు బదులుగా తేనెను కూడా ఉపయోగించవచ్చు. 1 నిమ్మకాయ రసం 1 లీటరు నీరు తాజా పుదీనా ఆకులు మరింత రుచి కోసం, రోజ్ వాటర్ ను కొద్దిగా కలుపుకోవచ్చు. సోంపు షర్బత్ ఆరోగ్య ప్రయోజనాలు: సోంపు షర్బత్ జీవక్రియను పెంచి, కొవ్వు కరుగుటకు సహాయపడుతుంది. శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగి, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. సోంపు షర్బత్ చల్లగా ఉండటం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. తిన్న తర్వాత తీసుకుంటే, నోటి దుర్వాసనను తొలగిస్తుంది. సోంపు గింజల్లో యాంటి బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, నోటి దుర్వాసనను తొలగిస్తాయి. సోంపు షర్బత్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఏదైనా సరే మోతాదుకు మించి తీసుకోవటం మంచిది కాదు.

## ఈ ఐదుగురు మెంతులకు దూరంగా ఉండాలి.. లేకుంటే ప్రమాదమే..!



అనేక ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి, అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి మెంతి గింజలను తీసుకుంటారు. మెంతి గింజల వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అయితే ఆహారం రుచిని పెంచేందుకు ఈ గింజలను రకరకాలుగా ఉపయోగిస్తాం. మెంతి గింజలను సాధారణంగా ఔషధంగా లేదా ఆహారంతో తీసుకుంటారు. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి. కానీ కొంతమంది మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కోవచ్చు. మీ శరీరంలో కింద పేర్కొన్న కొన్ని సమస్యలు ఉంటే, మీరు మెంతులు తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మెంతులను ఎవరు తీసుకోకూడదు డయాబెటిస్: మెంతి గింజలు చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే కొన్ని సందర్భాల్లో దీని వినియోగం మధుమేహాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. మధుమేహ రోగులు మెంతి గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి. అలర్జీ: కొందరికి మెంతి గింజల వల్ల అలర్జీ రావచ్చు. అందువల్ల మీరు మెంతులు వైద్యపరమైన ప్రతిచర్య ఏదైనా సూచనను కలిగి ఉంటే, మీరు దానిని నివారించాలి. అల్సర్: మెంతుల వినియోగం అల్సర్ రోగులకు హానికరం. ఈ రోగులు మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కొంటారు. హార్మోన్ల అసమతుల్యత: కొన్ని సందర్భాల్లో మెంతి గింజల అధిక వినియోగం హార్మోన్ల స్థాయిలను భంగం చేస్తుంది. అందుకే హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఉన్న వ్యక్తులు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. శరీర ఉష్ణోగ్రత అసమతుల్యత: కొంతమందికి మెంతులను తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో అసమతుల్యత ఏర్పడవచ్చు. ఇది శారీరక సమస్యలను కలిగిస్తుంది. ఈ సమస్యలన్నీ ప్రతి వ్యక్తికి రావని గమనించండి. అయితే మీకు ఈ సమస్యలు ఏవైనా ఉంటే మీరు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

# ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా..

## ట్విటర్‌లోకి ఓజీ డైరెక్టర్ గ్రాండ్ ఎంట్రీ

ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. పోకిరి సినిమాలోని ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత ఈ డైలాగ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాడు యంగ్ డైరెక్టర్ సుజిత్ ఏ సినిమా అప్‌డేట్ అయినా షేర్ చేసే ప్లాట్‌ఫాంలలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సింది సోషల్ మీడియా.ఇటీవల కాలంలో సాధారణంగా హీరోలు, డైరెక్టర్లు తమ తమ సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేస్తూ అభిమానులను ఖుషీ చేస్తుంటారని తెలిసిందే. అయితే నెట్టింట (ఎక్స్‌లో)అకౌంట్ లేకున్నా సూపర్ క్రేజ్ ఉన్న అతికొద్ది



యువదర్శకుల్లో టాప్‌లో ఉంటాడు సుజిత్. రన్ రాజా రన్ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగు దర్శకుడు ప్రభాస్‌తో సాహో తెరకెక్కించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు.ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ తెరకెక్కిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు. మొత్తానికి ఫైనల్‌గా అభిమానులతో నేరుగా టచ్‌లోకి వచ్చేందుకు ట్విటర్ ఎంట్రీ ఇచ్చేశాడు సుజిత్. ఎక్స్ అకౌంట్ కవర్‌ఫొటోపై ఓజీ స్టిల్‌ను పెట్టుకొని అభిమానుల్లో నయా జోష్ నింపుతున్నాడు సుజిత్.
ఈ సందర్భంగా సుజిత్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు మూవీ లవర్స్, నెటిజన్లు.

# ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఇంకా ఓపెన్ అవ్వని 'పుష్ప 2' బుకింగ్స్.. అసలు గొడవేంటి.?


హైదరాబాద్ మల్టీప్లెక్స్‌లో ఒక్క సినిమా అయిన చూడాలని ప్రతి ప్రేక్షకుడు కోరుకుంటాడన్న విషయం తెలిసిందే. అత్యాధునిక హంగులు.. సూపర్ సౌండింగ్.. లగ్జరీ సీటింగ్‌తో భారీ తెరలపై సినిమా చూస్తే ఆ అనుభూతి చెప్పలేనిది. ఇలాంటి అనుభూతిని హైదరాబాద్ నగరవాసులకు మొదట పరిచయం చేసింది ప్రసాద్స్ మల్టీప్లెక్స్. ప్రసాద్స్‌లో ఫస్ట్ డే సినిమా చూస్తే చాలు ఫ్యాన్స్‌తో పాటు సినిమా ప్రేక్షకులకు ఎదో తెలియని ఆనందం. ఇక సినిమా విడుదలయ్యాక అది హిట్టా లేదా ఫట్టా అనేది తెలిసేది కూడా ఈ థియేటర్‌లోనే. ముఖ్యంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్ వంటి మాస్ థియేటర్లు ఉన్న కూడా ప్రేక్షకుల ఎక్కువగా ప్రసాద్‌నే ఇష్టపడతారు. అయితే టాలీవుడ్ నుంచి ఏ పెద్ద హీరో వచ్చిన ఇందులో భారీ ఎత్తున విడుదలవుతుంది అన్న విషయం తెలిసిందే. తాజాగా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 చిత్రం కూడా రేపు



ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. ఇప్పటికే హాట్ కేకుల్లా అమ్ముడయిపోయాయి.ఇదిలావుంటే.. ఇప్పటివరకు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఓపెన్ అవ్వలేదు. గత నాలుగు రోజులు నుంచి అభిమానులు కూడా ప్రసాద్స్‌లో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడూ బుకింగ్ చేద్దామా అని ఆతృతతో ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఈ మూవీకి సంబంధించి అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కాకపోవడం విశేషం. దీనికి కారణం ఏంటి అని చూస్తే.. ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యంకు.. 'పుష్ప 2' నిర్మాతలు మైత్రి మూవి మేకర్స్‌కి ఇంకా డీల్ కుదరట్లేదు అని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రసాద్ నుంచి ఎక్కువ షేర్ మైత్రి అడిగినట్లు సమాచారం. దీంతో ప్రసాద్ నిర్వహాకులు ఒప్పుకోకపోవడంతో బుకింగ్స్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఈరోజు తెలియాల్సి ఉంది.

# చైతూ శోభిత వివాహం.. గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీళ్లే..!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితజరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది.ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ఉపాసన, మహేశ్ బాబు నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహా



పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు.పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై-శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ.2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.

# బాలకృష్ణ డాకు మహారాజ్ ఫినిషింగ్ టచ్.. బాబీ టీం ఎక్జయిటింగ్ న్యూస్





నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా విడుదలకు కొన్ని రోజులే మిగిలి ఉండటంతో ఇక బాబీ టీం ఫినిషింగ్ టచ్ ఇచ్చేసింది. డాకు మహారాజ్ షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ మరోసారి టీజర్‌ను ట్యాగ్ చేస్తూ వీడియో విడుదల చేశారు.బాలకృష్ణను ఈ సారి కంప్లీట్ నయా అవతార్‌లో చూపించబోతున్నాడని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌లో.. ఈ కథ వెలుగును పంచే దేవుళ్లది కాదు.. చీకటిని పంచే రాక్షసులది కాదు.. ఆ రాక్షసులనే ఆడించే రావణుడిది కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసే ఒక రాజుది.. గండ్రగొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది.. నన్ను గుర్తు పట్టావా..? డాకు డాకు మహారాజ్ అంటూ బాలకృష్ణ స్టైల్ ఆఫ్ డైలాగ్స్‌తో గూస్ బంప్స్ తెప్పిస్తూపెంచేస్తున్నాడు.

## హావభావాలు బాగున్నాయి రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'.



రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే టీజర్ విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్ చూసిన అగ్ర దర్శకుడు సుకుమార్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రష్మిక క్లోజప్ షాట్స్, ఆమె హావభావాలు బాగున్నాయని, దర్శకుడు సరైన యాక్టర్స్‌ని సెలక్ట్ చేసుకున్నాడని సుకుమార్ అభినందించారు. ఈ చిత్రానికి కెమెరా: కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాణం: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్. ఇదిలావుంటే.. రష్మిక నటించిన తాజా చిత్రం 'పుష్ప-2' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. దీంతో పాటు ఆమె హిందీలో ఛావా, సికందర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# యువ దర్శకుడికి గ్రీన్ సిగ్నల్



ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న 'కుబేర' చిత్రంలో నాగార్జున ప్రత్యేక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ సినిమా సంక్రాంతి తర్వా త విడుదల కానుంది. మరి ఈ సినిమా తర్వాత నాగ్ ఏ సినిమా చేస్తారు? అనేది ఆయన అభిమానుల్లో నెలకొని ఉన్న ప్రశ్న. 'నా సామిరంగ' తర్వాత ఆయన హీరోగా సినిమా రాలేదు. అందుకే.. నాగార్జున సోలో హీరోగా నటించే సినిమా కోసం అక్కినేని అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. 'హుషారు' సినిమాతో యువతరాన్ని ఆకట్టున్న యువ దర్శకుడు హర్ష ఇటీవల నాగార్జునకి ఓ కథ వినిపించారట. ఆయన కథ నచ్చడంతో, సినిమా చేసేందుకు నాగ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. జనవరిలో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. హర్ష దర్శకత్వం వహించిన 'ఓం భీం బుష్' సినిమా ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే.

## నెత్తుటితో పిడికిలి బిగించిన చిరంజీవి, శ్రీకాంత్ ఓదెల.. స్టన్నింగ్ స్టిల్‌తో సూపర్ హైప్



ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. మరోవైపు దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. అలా అప్‌డేట్ ఇచ్చేశారో లేదో..? సినిమా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు స్టన్నింగ్ ఫొటోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.మెగాస్టార్ చిరంజీవితో పిడికిలి బిగించిన స్టిల్‌ను షేర్ చేశాడు. బ్యాక్‌డ్రాప్‌లో చిరు, శ్రీకాంత్ ముఖాలను కనిపించకుండా.. నెత్తుటితో పిడికిలి బిగించిన స్టిల్‌ను హైలెట్ చేస్తూ తీసిన ఫొటోను ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. సినిమా వయోలెన్స్‌గా (హింసాత్మకంగా) ఉండబోతుందని ట్వీట్ చేశాడు. ఒక్క స్టిల్‌తో సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు.శ్రీకాంత్ ఓదెల ఓ వైపు నానితో రెండో సినిమాను డైరెక్ట్ చేస్తూనే.. మరోవైపు మెగాస్టార్ సినిమాను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు. ఈ ప్రాజెక్టులో చిరంజీవిని చాలా ఫ్రెస్ లుక్‌తో నయా అవతార్‌లో చూపించబోతున్నాడట.

## పుష్ప 2 ది రూల్ స్పెషల్ ప్లాన్.. ఐకానిక్ థియేటర్‌కు అల్లు అర్జున్ టీం..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీ సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతోపాటు ఇండియావైడ్‌గా పుష్పరాజ్ మేనియా కొనసాగుతోంది.ఇదిలా ఉంటే మరికొన్ని గంటల్లో పుష్ప స్పెషల్ షోలు పడబోతున్న నేపథ్యంలో ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టీం ఐకానిక్ సంధ్య థియేటర్లలో స్పెషల్ షోకు హాజరుకాబోతుందట. బన్నీతోపాటు పలువురు చిత్రయూనిట్ మెంబర్స్ కూడా ఈ షోలో సందడి చేయబోతున్నారని నెట్టింట క్రేజీ న్యూస్ క్యూరియాసిటీ పెంచేస్తుంది.ఇదే నిజమైతే థియేటర్ వద్ద ఎలాంటి రద్దీ ఉంటుందనేది ఊహించడం కష్టమే. మరి ఈ వార్తపై మేకర్స్ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకున్నా.. మరికొన్ని గంటల్లో దీనిపై క్లారిటీ రానుందని చెప్పొచ్చు. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో అంచనాలు భారీగానే ఉన్నాయి.